# తొలివార్త
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A0357
ప్రజా గళం మా కలం.....
www.tolivaartha.com
www.epaper.tolivaartha.com

ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ సంపుటి : 02 సంచిక : 108 వెల : 4/- పేజీలు : 08 ఆదివారం 23 - 08 - 2026

Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial



**రిపోర్టర్లు కావలెను...**

తొలివార్త తెలుగు దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్చార్జిలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించవలసిన నెంబరు : 90108 80040


## లండన్ కేంబ్రిడ్జ్ వర్సిటీని సందర్శించిన
# సీఎం రేవంత్‌రెడ్డి బృందం

- కేంబ్రిడ్జ్ వర్సిటీని సందర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి
- విద్య, పరిశోధనల్లో భాగస్వామ్యంపై చర్చ
- విద్య, పరిశోధన రంగాల్లో భాగస్వామ్యంపై కేంబ్రిడ్జ్ ప్రతినిధులతో చర్చ
- హైదరాబాద్‌లో ఎడ్యుకేషన్, రీసెర్చ్ ప్రోగ్రామ్‌లు పెట్టాలని కోరిన సీఎం బృందం



**తొలివార్త, హైదరాబాద్, ఆగస్టు 22 :** లండన్‌లోని ప్రఖ్యాత కేంబ్రిడ్జ్ వర్సిటీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం సందర్శించింది. విద్య, పరిశోధన రంగాల్లో భాగస్వామ్యంపై కేంబ్రిడ్జ్ ప్రతినిధులతో సీఎం చర్చించారు. హైదరాబాద్‌లో ఎడ్యుకేషన్, రీసెర్చ్ ప్రొగ్రామ్‌లు పెట్టాలని కోరారు. యువపారిశ్రామికవేత్తలకు ఇంక్యుబేషన్, స్టార్టప్‌ల అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని విజ్ఞప్తి చేశారు. స్పష్టమైన కార్యచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని ఇరువర్గాలు నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబు, సీఎం సలహాదారు రామకృష్ణారావు, ప్రత్యేక సీఎస్ జయేశ్ రంజన్‌లు హాజరయ్యారు. మరోవైపు సీఎం రేవంత్ పర్యటనకు కేంద్రం నో చెప్పడాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా తప్పుపట్టారు. లైఫ్ సైన్సెస్, టెక్నాలజీ, క్రీడలు, సృజనాత్మక ఆర్థిక వ్యవస్థకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు లండన్‌లోని లివర్‌పూల్ సిటీ డెవలప్‌మెంట్ విభాగం ఆసక్తి చూపింది. భాగస్వామ్య ఒప్పందం చేసుకునేందుకు లివర్‌పూల్ ప్రతినిధి బృందం అక్టోబర్‌లో హైదరాబాద్ రానుంది. లండన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇవాళ లివర్‌పూల్ సిటీ డెవలప్‌మెంట్ విభాగానికి చెందిన సుసాన్ ఫిన్నెగాన్, నూలా గల్లాఘర్, లివర్‌పూల్ ఫుట్‌బాల్ క్లబ్‌కు చెందిన పలువురు - మిగతా 2 లో



# అక్రమ భవనాలన్నీ కూల్చేస్తాం

- హైడ్రా కమిషనర్
- గచ్చిబౌలిలో ఏడంతస్తుల భవనం కూలి ఇద్దరి మృతి
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన కమిషనర్ రంగనాథ్
- అంజయ్యనగర్‌లోని అక్రమ కట్టడాలన్నింటినీ కూల్చేస్తామని ప్రకటన
- సెట్‌బ్యాక్‌లు లేని భవనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని వెల్లడి

**తొలివార్త, హైదరాబాద్, ఆగస్టు 22 :** హైదరాబాద్ గచ్చిబౌలిలోని అంజయ్య నగర్‌లో ఏడంతస్తుల భవనం కుప్పకూలిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన నేపథ్యంలో 'హైడ్రా' కమిషనర్ రంగనాథ్ శనివారం ఘటనా స్థలాన్ని సందర్శించి - మిగతా 2 లో

## సీఎం రేవంత్‌రెడ్డికి కొండా సురేఖ
# క్షమాపణ చెప్పాలి



- కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు డిమాండ్
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కొండ సుష్మిత విమర్శలు
- ఆ వ్యాఖ్యలను ఖండిస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు
- క్రమశిక్షణా కమిటీ వారిపై సరైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సభ్యుల విజ్ఞప్తి

**తొలివార్త, హైదరాబాద్, ఆగస్టు 22 :** సీఎం రేవంత్‌రెడ్డిపై కొండా సురేఖ కుమార్తె సుష్మిత ఇటీవల చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చకు దారి తీశాయి. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. రేవంత్‌రెడ్డికి కొండా - మిగతా 2 లో

# కాలిఫోర్నియాలో దీపావళికి అధికారిక గుర్తింపు

- అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానం
- అమెరికాలో భారతీయ పండుగకు గౌరవం.. దీపావళిని గుర్తించిన కాలిఫోర్నియా
- భారత సంతతి సభ్యులు దర్శన పటేల్, యష్ కల్రా చొరవతో తీర్మానానికి రూపకల్పన
- ప్రవాస భారతీయులకు, వారి సంస్కృతికి ఇది గొప్ప గౌరవమని హర్షం
- హిందూ, సిక్కు, బౌద్ధ, జైన సమాజాలకు దీపావళి ప్రాముఖ్యతను తీర్మానంలో ప్రస్తావన



**తొలివార్త, ఢిల్లీ, ఆగస్టు 22 :** అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలో దీపావళి పండుగకు అధికారిక గుర్తింపు లభించింది. ఈ మేరకు కాలిఫోర్నియా రాష్ట్ర అసెంబ్లీ ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. కాలిఫోర్నియా రాష్ట్రంలోనూ, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రవాస భారతీయులు, - మిగతా 2 లో

# 48 మందికి జాతీయ ఉపాధ్యాయ పురస్కారాలు



- సెప్టెంబర్ 5న ప్రదానం చేయనున్న రాష్ట్రపతి
- అవార్డు గ్రహీతల జాబితాలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఉపాధ్యాయులు
- సెప్టెంబర్ 5న ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో పురస్కారాలను ప్రదానం చేయనున్న రాష్ట్రపతి

**తొలివార్త, ఢిల్లీ, ఆగస్టు 22 :** పాఠశాల విద్య, అక్షరాస్యతకు చేసిన సేవలకు గుర్తింపుగా 48 మంది ఉపాధ్యాయులకు ప్రభుత్వం శుక్రవారం జాతీయ ఉపాధ్యాయ అవార్డులు 2026ను ప్రకటించింది. అవార్డు గ్రహీతల జాబితాలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఉపాధ్యాయులతో పాటు కేంద్రీయ విద్యాలయ - మిగతా 2 లో

# విశాఖ వేదికగా బ్రిక్స్ దేశాల సదస్సు



- తోట్లకొండను సందర్శించిన బ్రిక్స్ ప్రతినిధులు
- భారత్ అధ్యక్షతన విశాఖలో బ్రిక్స్ యువజన, క్రీడా మంత్రుల సమావేశాలు
- మొత్తం 11 సభ్య దేశాల ప్రతినిధుల హాజరు
- యువజన సాధికారత, క్రీడల్లో సహకారంపై ప్రధానంగా చర్చ
- ఏపీ సీఎం చంద్రబాబుతోనూ భేటీ కానున్న ప్రతినిధులు

**తొలివార్త, అమరావతి, ఆగస్టు 22 :** భారత్ అధ్యక్షతన జరుగుతున్న 2026 బ్రిక్స్ సదస్సులో భాగంగా సాగర నగరం విశాఖపట్నం కీలక సమావేశాలకు ఆతిథ్యం ఇస్తోంది. ఇవాళ, రేపు తేదీల్లో బ్రిక్స్ యువజన వ్యవహారాల మంత్రుల సమావేశం, క్రీడా మంత్రుల సమావేశం ఇక్కడ జరుగుతున్నాయి. బ్రెజిల్, చైనా, ఈజిప్ట్, - మిగతా 2 లో




# సెప్టెంబర్ 1 నుంచి విమానాశ్రయాల్లో కొత్త రూల్

- ఇకపై అంతా డిజిటల్!
- ఇమ్మిగ్రేషన్ కౌంటర్ల వద్ద ఫిజికల్ బోర్డింగ్ పాస్ తప్పనిసరి కాదు
- డిజిటల్ లేదా ఈ-బోర్డింగ్ పాస్‌తోనే క్లియరెన్స్ పొందవచ్చు
- బోర్డింగ్ పాస్‌పై స్టాంపింగ్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసిన ప్రభుత్వం
- దేశంలోని అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో మార్పులు అమలు




# ఫ్రాన్స్‌లో తొలి హిందూ ఆలయం

- భారత్‌లో తయారీ, పారిస్‌లో నిర్మాణం
- ఫ్రాన్స్‌లో మొట్టమొదటి సంప్రదాయ హిందూ దేవాలయ నిర్మాణం పూర్తి
- 13 రోజుల పాటు ఘనంగా 'ఫెస్టివల్ ఆఫ్ కల్చర్' వేడుకలు

## 10,060 పోస్టులతో
# 'జాబ్ క్యాలెండర్ 2026' విడుదల

- నాలుగు దశల్లో ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్
- సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో రానున్న నోటిఫికేషన్లు
- ఈ మేరకు జీవో జారీ చేసిన ఆర్థికశాఖ అధికారులు
- ఏపీలో 10,060 పోస్టులతో 'జాబ్ క్యాలెండర్ 2026' విడుదల




**తొలివార్త, అమరావతి, ఆగస్టు 22 :** రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు శుభవార్త వచ్చేసింది. కూటమి ప్రభుత్వం ఇచ్చినమాటను నిలబెట్టుకుంది. శాసనసభలో ప్రకటించినట్లుగానే జాబ్ క్యాలెండర్-2026 విడుదలకు అనువుగా ఆర్థికశాఖ 10,060 పోస్టులను నేరుగా భర్తీ చేసేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. అభ్యర్థుల సన్నద్ధతను దృష్టిలో ఉంచుకుని నాలుగు దశల్లో ఈ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదలకు పచ్చజెండా ఊపింది. దీంతో 149 గ్రూపు-1 సర్వీసులతోపాటు ఇతర ఖాళీలు కూడా భర్తీ కానున్నాయి. ప్రభుత్వ కొలువుల కోసం ఎదురు చూస్తున్న అభ్యర్థుల కల సాకారం కాబోతోంది. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 10,060 పోస్టుల భర్తీకి ప్రభుత్వం సిద్ధమైంది. అభ్యర్థులు ఒకేసారి గందరగోళానికి గురికాకుండా వారికి సన్నద్ధమయ్యేందుకు తగిన సమయం ఇస్తూ పక్కా ప్రణాళికతో నాలుగు దశల్లో నోటిఫికేషన్లు జారీ చేయనున్నట్లు ప్రకటించింది. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంగా మౌలిక సదుపాయాలు, విద్య, వైద్యం, శాంతిభద్రతల విభాగాలకు అత్యధిక ప్రాధాన్యత నిచ్చింది. జాబ్ క్యాలెండర్-2026 విడుదలకు రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ జీవో నంబర్ 81 జారీ చేశారు. ఏపీపీఎస్సీ, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్, డీఎస్సీ ద్వారా ఈ పోస్టులు భర్తీ చేసేందుకు ఆర్థికశాఖ ఆమోదం తెలిపింది. నాలుగు దశల్లో ఈ నియామకాలు జరగనున్నాయని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. మొదటి దశలో ఉన్నత విద్యాశాఖకు చెందిన 1,523 పోస్టులకు - మిగతా 2 లో

## సంస్కరణలు పూర్తయ్యాయి..
# ఇక 100 శాతం ఫలితాలే లక్ష్యం

- మంత్రి నారా లోకేశ్
- విజయనగరం దాసన్నపేటలో క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం
- హాజరైన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- ప్రతినెలా క్లస్టర్ స్కూల్ సమావేశాలకు హాజరవుతానని మంత్రి హామీ
- ఈ ఏడాది మరో 3 వేల టీచర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం నిర్ణయం
- నైతిక విలువల పెంపునకు ప్రత్యేక పాఠ్యాంశాలు రూపొందించామని వెల్లడి
- ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థను దేశంలోనే నంబర్ వన్ గా నిలుపుతామని ప్రకటన



**తొలివార్త, అమరావతి, ఆగస్టు 22 :** రాష్ట్ర విద్యా వ్యవస్థలో సంస్కరణల శకం పూర్తయిందని, ఇకపై నూరు శాతం ఫలితాలు సాధించడమే అందరి లక్ష్యం కావాలని విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. విజయనగరం దాసన్నపేటలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జరిగిన క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. - మిగతా 2 లో

# సంపాదకీయం

## బ్రెజిల్‌పై అమెరికా పడగ!



లాటిన్ అమెరికా దేశాల్లో నియంతలను గద్దెనెక్కించిన గతకాలపు పోకడలకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మళ్లీ ప్రాణప్రతిష్ఠ చేస్తున్నారు. వచ్చే అక్టోబర్ మొదటివారం బ్రెజిల్‌లో జరగబోయే అధ్యక్ష ఎన్నికల్లో ప్రస్తుత దేశాధ్యక్షుడు, మధ్యేవాద వామపక్ష నేత లూలా డి సిల్వాను ఓడించి మితవాద పక్ష నాయకుడు ఫ్లేవియో బోల్సోనారో అధికారంలోకి రాలేనట్టయితే సైనిక జోక్యం చేసుకోవటానికి పథక రచన చేస్తున్నారు. ఇందులో భాగంగా రెండు నేరస్త ముఠాలు సీవీ, పీసీసీలను ఉగ్రవాద సంస్థలుగా అమెరికా ప్రకటించింది.వీరినుంచి అమెరికాకు ఏర్పడిన ముప్పును తొలగించటంలో బ్రెజిల్ విఫలమైందన్న సాకుతో సైనిక దాడి చేయటమే ఈ పథకం ఆంతర్యం. వెనిజులాలో సైతం నిరుడు ట్రంప్ ఇదే తరహా డ్రామా నడిపించారు. మాదకద్రవ్య ముఠాలు అమెరికా భద్రతకు ముప్పుగా మారాయనీ, వాటిని అధ్యక్షుడు మదురో ప్రోత్సహిస్తున్నారనీ ఆరోపించారు. ఈ ఏడాది జనవరిలో మదురో దంపతుల్ని కిడ్నాప్ చేసి అమెరికాకు తరలించారు. ప్రస్తుతం వారిద్దరూ అమెరికా కోర్టులో క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నారు.లాటిన్ అమెరికా దేశాలన్నిటా 1964 మొదలుకొని రెండు దశాబ్దాలపాటు అమెరికా ఇలాంటి దుర్మార్గాలకే పాల్పడింది. ఇదే బ్రెజిల్‌లో 1964లో వామపక్ష ప్రభుత్వాధినేత జివావో గౌలార్ట్‌ను సైనిక కుట్రలో తొలగించి హుంబెర్టో కాస్టిలోను గద్దెనెక్కించింది. అదే సంవత్సరం బొలీవియాపై సైతం ఇదే కుట్ర కొనసాగించింది. చిలీలో 1973లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన సోషలిస్టు నాయకుడు సాల్వెడార్ అలెండీని సైనిక తిరుగుబాటులో హతమార్చి అగస్టో పినోచెట్‌ను అధినేతగా కూర్చోబెట్టింది. ఇలా ఉరుగ్వే, అర్జెంటీనా, ఎల్ సాల్వెడార్, గ్వాటెమాలా దేశాల్లో సైతం 1985 వరకూ ఈ కుట్రలు సాగుతూనే వచ్చాయి. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో తన పొరుగున ఆనాటి సోవియట్ ప్రభావం పడితే తన ప్రాభవం కొడిగడుతుందన్న భయాందోళనలే ఈ కుట్రలకు కారణం. నియంతల రాకతో లాటిన్ అమెరికా దేశాల ప్రజానీకం భయానక పాలన చవిచూశారు. ఒక్క అర్జెంటీనాలోనే 'డర్టీ వార్' పేరుతో పదివేలమంది ప్రాణాలు తీశారు. చిలీలో, ఎల్‌సాల్వెడార్‌లో, గ్వాటెమాలాలో సాగించిన నరమేధాలు దాదాపు యాభైవేలమంది ఉసురుతీశాయి.మళ్లీ ఇన్నాళ్లకు అమెరికా అస్తిత్వ ఆందోళనలో పడింది. మొన్న మే నెలలో జరిగిన కొలంబియా ఎన్నికల్లో ట్రంప్ తెరవెనక సాగించిన కుట్రల ఫలితంగా ఆయన అనుకూలుడు ఎబెలార్డో ఎస్ప్రియెల్లా స్వల్ప ఆధిక్యతతో అధికారంలోకొచ్చారు. అందుకే బ్రెజిల్‌లో సైతం ఆ పాచిక పారుతుందనుకుంటున్నారు. లూలా బ్రిక్స్ కూటమిలో చురుగ్గా పాలుపంచుకోవటం, చైనాతో సాన్నిహిత్యం పెంచుకోవటం, అమెరికా డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించే దిశగా చర్యలు తీసుకోవటం ట్రంప్‌కు కంటగింపుగా మారాయి. తన కీలుబొమ్మ జైర్ బోల్సొనారో 2023 ఎన్నికల్లో పదవీభ్రష్టుడు కావటంనుంచే ట్రంప్ బుసలుకొడుతున్నారు. తిరుగుబాటు కుట్రలో బోల్సొనారోను శిక్షిస్తే తీవ్ర పరిణామాలుంటాయని న్యాయవ్యవస్థను సైతం హెచ్చరించారు. కానీ ఈ ఏడాది మొదట్లో బోల్సొనారోకు 27 యేళ్ల ఖైదు పడింది. ప్రస్తుతం డి సిల్వాతో తలపడేందుకు రంగంలో 13 మంది అభ్యర్థులున్నారు. ఆయనకు 40 శాతం మద్దతుంటే, సమీప ప్రత్యర్థి ఫ్లేవియో 28 శాతంవద్ద ఆగిపోయారు. దీన్నెలాగైనా తారుమారు చేయటానికి అమెరికా పడరాని పాట్లు పడుతోంది. బ్రెజిల్ పాత్రికేయులకూ, వివిధ మాధ్యమాల్లో ప్రభావం చూపగల వారికీ ఉదారంగా వీసాలు మంజూరుచేసి 'భావప్రకటనా స్వేచ్ఛ'పై పాఠాలు చెబుతోంది. తప్పుడు ప్రచారాలు సాగిస్తోంది. అయినా పరిస్థితి ఆశాజనకంగా లేకపోవటంతో కొత్త ఎత్తుకు తెరలేపింది.ఇరాన్‌లో ఓటమి ఎదురుకావటం, ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతినటం, డాలర్ మనుగడకు ముప్పు ఏర్పడటం ట్రంప్‌ను వేధిస్తున్నాయి. ఇప్పటికే పెరూ, ఎల్‌సాల్వెడార్ దేశాల్లో మితవాదులు గెలిచారు. బ్రెజిల్‌ను సైతం లోబరుచుకోగలిగితే దేశంలో తన కీర్తిప్రతిష్ఠలు పెరుగుతాయని ట్రంప్ భావిస్తున్నారు. పొరుగు దేశాల ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకోవటంలాంటి అనాగరిక పోకడలకు అమెరికా ఇకనైనా స్వస్తిచెప్పాలి.

## కాలిఫోర్నియాలో దీపావళికి అధికారిక గుర్తింపు

**మొదటిపేజీ తరువాయి -** భారత సంతతి ప్రజల పట్ల తమకు ప్రగాఢమైన గౌరవం ఉందని ఈ తీర్మానంలో అసెంబ్లీ పేర్కొంది.భారత సంతతికి చెందిన అసెంబ్లీ సభ్యులు దర్శన పటేల్, యష్ కల్రా ఆగస్టు 13న 'హౌస్ రిజల్యూషన్ 137' పేరుతో ఈ తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టారు. అసెంబ్లీ రూల్స్ కమిటీ పరిశీలన అనంతరం దీనికి ఆమోదం లభించింది. ఈ ఏడాది నవంబర్ 8న జరుపుకోనున్న దీపావళిని గుర్తిస్తూ, ఈ వేడుకల్లో కాలిఫోర్నియా ప్రజలు కూడా పాలుపంచుకోవాలని ఈ తీర్మానం ద్వారా అధికారికంగా పిలుపునిచ్చారు.ఈ చారిత్రక పరిణామంపై హిందూ అమెరికన్ ఫౌండేషన్ సోషల్ మీడియా ద్వారా హర్షం వ్యక్తం చేసింది. "కాలిఫోర్నియా దీపావళి తీర్మానం అధికారికంగా ఆమోదం పొందింది" అని ప్రకటించింది. ఈ తీర్మానం తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిన దర్శన పటేల్, యష్ కల్రాలకు ఫౌండేషన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. తీర్మానం రూపకల్పనలో తమను సంప్రదించినందుకు కృతజ్ఞతలు చెప్పింది.దీపావళి పండుగకు భారతీయ అమెరికన్లు, దక్షిణాసియా అమెరికన్ల జీవితంలో గొప్ప ప్రాముఖ్యత ఉందని ఈ తీర్మానంలో వివరించారు. హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు ఏటా ప్రపంచవ్యాప్తంగా ఈ పండుగను ఘనంగా జరుపుకొంటారని పేర్కొన్నారు. 'దీపావళి' అంటే 'దీపాల వరుస' అని అర్థమని, ఇది ప్రపంచంలోని పురాతన పండుగల్లో ఒకటని తెలిపారు.ఈ పండుగ కుటుంబాలు, స్నేహితులు, సమాజాన్ని ఒకచోట చేర్చి ఉదారత, ఐక్యత, ఆనందం, కృతజ్ఞత వంటి విలువలను చాటుతుందని తీర్మానం కొనియాడింది. దీపావళి దీపాలు చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీక అని అభివర్ణించింది. వ్యక్తిగత సవాళ్లు ఎదురైనా సానుకూల దృక్పథం, వినయం, దయను కొనసాగించాలనే సందేశాన్ని దీపావళి ఇస్తుందని పేర్కొంది. అనేక సమాజాలకు దీపావళి నూతన సంవత్సరానికి ఆరంభమని, ఇది జ్ఞానం, ఎదుగుదల, సంతోషానికి కట్టుబడి ఉండే సమయమని తీర్మానంలో పొందుపరిచారు.

## సెప్టెంబర్ 1 నుంచి విమానాశ్రయాల్లో కొత్త రూల్

**మొదటిపేజీ తరువాయి -** విదేశాలకు ప్రయాణించే భారతీయులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. విమానాశ్రయాల్లో ఇమ్మిగ్రేషన్ ప్రక్రియను మరింత సరళతరం చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. 2026 సెప్టెంబర్ 1 నుంచి అంతర్జాతీయ ప్రయాణికులు ఇమ్మిగ్రేషన్ కౌంటర్ల వద్ద భౌతిక (ఫిజికల్) బోర్డింగ్ పాసులను సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది.నూతన నిబంధనల ప్రకారం, ప్రయాణికులు తమ డిజిటల్ లేదా ఈ-బోర్డింగ్ పాస్‌లను చూపించి ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్ పొందవచ్చు. ఇప్పటి వరకు అమల్లో ఉన్న బోర్డింగ్ పాస్‌లపై ముద్రలు (స్టాంపింగ్) వేసే పద్ధతికి స్వస్తి పలకనున్నట్లు బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ ప్రకటించింది. ఒకవేళ ప్రయాణికుల వద్ద భౌతిక బోర్డింగ్ పాస్‌లు ఉన్నప్పటికీ వాటిని అనుమతిస్తారు, కానీ వాటిపై ఎలాంటి స్టాంపులు వేయరు.దేశవ్యాప్తంగా ఉన్న అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో ఈ మార్పు అమల్లోకి రానుందని ఢిల్లీలోని ఫారెనర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ (ఎఫ్ఆర్ఆర్ఓ) ఒక అంతర్గత నోట్‌లో ధృవీకరించింది. ప్రస్తుత స్టాంపింగ్ విధానం వల్ల ప్రయాణికులు అసౌకర్యానికి గురికావడంతో పాటు, అప్పుడప్పుడు ముద్రలు వేయడంలో పొరపాట్లు జరుగుతున్నాయని బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ గుర్తించింది. ఈ ఇబ్బందులను అధిగమించి, ప్రయాణాన్ని మరింత సులభతరం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ కొత్త నిబంధనపై విమానాశ్రయ యాజమాన్యాలు, సీఐఎస్ఎఫ్ సిబ్బందికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ అన్ని భాగస్వామ్య పక్షాలను ఆదేశించింది. సెప్టెంబర్ 1 నుంచి ఈ ప్రక్రియ ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు.

## కేంబ్రిడ్జ్ వర్సిటీని సందర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి

**మొదటిపేజీ తరువాయి -** మర్యాదపూర్వకంగా కలిశారు.లండన్‌లోని ప్రఖ్యాత ఇంపీరియల్ కాలేజీని సీఎం సలహాదారు రామకృష్ణారావు సందర్శించారు. ఇంపీరియల్ కాలేజీ చీఫ్ ఆఫ్ స్టాఫ్, అమాండా వోల్తుయిజెన్, దక్షిణాసియా సీనియర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ మేనేజర్ రొసాన్నా గిల్లెస్పీతో రామకృష్ణారావు సమావేశమయ్యారు. హైదరాబాద్‌లో షార్ట్ టర్మ్ కోర్సులు, ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలు నిర్వహించే అవకాశాలను పరిశీలిస్తామని అమాండా తెలిపారు. పరిశోధన రంగంలో భాగస్వామ్యం విద్యార్థులు, అధ్యాపకుల మార్పిడి కార్యక్రమాలపై కూడా తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి చూపారు. డిసెంబరులో జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ఇంపీరియల్ కాలేజీ ప్రతినిధులను రామకృష్ణారావు ఆహ్వానించారు.సీఎం రేవంత్ రెడ్డి లండన్ పర్యటన రేపటితో పూర్తవ్వనుంది. ఆయన అమెరికా పర్యటనకు కేంద్రం నో చెప్పడంతో లండన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా తప్పుపట్టారు. పెట్టుబడుల కోసం వెళ్లే పర్యాటనలను అడ్డుకోవడం ముమ్మాటికీ అన్యాయమేనని ఆయన అభిప్రాయపడ్డారు. బీజేపీ పెద్దలు తమకు కావాల్సిన వారికి అనుమతి ఇస్తారని, తెలంగాణ సీఎంకు మాత్రం విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వలేదని ఆరోపించారు.అమెరికాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉన్నారని, పెట్టుబడులు వస్తే తెలంగాణతో పాటు దేశానికి కూడా లాభమేనన్నారు. కేంద్రం ఉద్దేశపూర్వకంగానే ఇలాంటి పర్యటనలను అడ్డుకుంటోందని ఖర్గే ఆరోపించారు. ముఖ్యమంత్రులు వెళ్లి పెట్టుబడులు తెస్తారనే భయం వారిలో ఉందన్నారు. అన్నీ తమ ద్వారా జరగాలనేది కేంద్రం సంకుచిత ఆలోచన అని ఖర్గే విమర్శించారు.

# 10,060 పోస్టులతో 'జాబ్ క్యాలెండర్ 2026' విడుదల

**మొదటిపేజీ తరువాయి -** ఇప్పటికే నోటిఫికేషన్ విడుదలైంది. ఉన్నత విద్యాశాఖ ద్వారా మే 15నే నోటిఫికేషన్ జారీ చేసి భర్తీ ప్రక్రియ ప్రారంభించారు. మిగిలిన మూడు దశల నోటిఫికేషన్ల కోసం ఆర్థికశాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రెండో దశ నోటిఫికేషన్ సెప్టెంబర్ 15 విడుదల కానుంది. ఈ దశలో మొత్తం 3,231 పోస్టులకు నోటిఫికేషన్లు రానున్నాయి.ఇందులో 149 గ్రూప్-1 పోస్టులు ఉన్నాయి. డిప్యూటీ కలెక్టర్లు 11, డీఎస్పీ సివిల్ 36, పంచాయతీ రాజ్ డీడీవోలు 35 పోస్టులతో పాటు మున్సిపల్ కమిషనర్, కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ పోస్టులు ఇందులో ఉన్నాయి. ఇక ఇదే దశలో పోలీస్, ఫైర్, జైళ్ల శాఖలో భారీగా కొలువులు భర్తీ చేయనున్నారు. 542 సివిల్ కానిస్టేబుల్స్, 205 ఏఆర్ కానిస్టేబుల్స్, 182 సివిల్ ఎస్సై, 116 ఏఆర్ ఎస్సై పోస్టులు నోటిఫై కానున్నాయి. ఫైర్ మెన్, జైలు వార్డర్ పోస్టులు, 164 వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు ఈ ఫేజ్ లోనే భర్తీ కానున్నాయి.మూడో దశ అక్టోబర్ 15న నోటిఫికేషన్ రానుంది. ఈ దశలో మొత్తం 2,311 పోస్టులను భర్తీ చేస్తారు. ప్రధానంగా గ్రూప్-2 అభ్యర్థులకు ఇది కీలకమైన దశ. 673 గ్రూప్-2 పోస్టుల్లో రెండు వందలు డిప్యూటీ తహసీల్దార్, 176 డిప్యూటీ ఎంపీడీవో, 40 జీఎస్టీ ఆఫీసర్ పోస్టులు ఉన్నాయి.ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్లు 25, ఎక్సైజ్ కానిస్టేబుళ్ల 400 పోస్టులు భర్తీ చేయనున్నారు. అలాగే ఇంజనీరింగ్, విద్యుత్ శాఖల్లో ఏఈఈ పోస్టుల భర్తీ కూడా ఇదే దశలో ఉండబోతోంది. ఇరిగేషన్?లో 224, పంచాయతీరాజ్?లో 173, రోడ్లు-భవనాల శాఖలో 79 ఏఈఈ పోస్టులతో పాటు ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కంలలో ఏకంగా 629 ఏఈఈ పోస్టుల భర్తీకి అక్టోబర్ 15న ప్రకటన వెలువడనుంది.నాలుగో దశ అక్టోబర్ 15న నోటిఫికేషన్ రానుంది. ఈ దశ పూర్తిగా ఉపాధ్యాయ కొలువులకు కేటాయించారు. రాష్ట్రవ్యాప్తంగా డీఎస్సీ ద్వారా 2,995 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇందులో స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీ తదితర ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయి. సబ్జెక్టుల వారీగా ఖాళీల వివరాలను జిల్లాల వారీగా డీఎస్సీలు త్వరలోనే ప్రకటించనున్నాయి. ప్రెసిడెన్షియల్ ఆర్డర్-2025, రిజర్వేషన్లు, రోస్టర్ విధానాలను పక్కాగా పాటిస్తూ పారదర్శకంగా ఈ నియామకాలు చేపట్టాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఆయా శాఖలన్నీ రిక్రూటింగ్ ఏజెన్సీలకు వెంటనే ఖాళీల వివరాలు, రోస్టర్ పాయింట్లను పంపాలని జీవోలో పేర్కొంది. ప్రణాళికాబద్ధంగా నోటిఫికేషన్ల తేదీలను ముందుగానే ప్రకటించడంతో సన్నద్ధతకు అభ్యర్థులకు సమయం ఉంది.ఏపీపీఎస్సీ, డీఎస్సీ వంటి ఏజెన్సీలు ఈ ప్రభుత్వ కొలువుల కోసం నియామక పరీక్షలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయి. ఈ పరీక్షలన్నింటిని ఎటువంటి వివాదాలకు తావివ్వకుండా కంప్యూటర్ ఆధారితంగానే నిర్వహించాలన్నది ప్రభుత్వ యోచన. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎటువంటి వివక్ష లేకుండా ఈ ఎంపిక ప్రక్రియలో సమాన అవకాశాలు ఇవ్వాలన్ని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. పూర్తి వివరాలు http://goir.ap.gov.in వెబ్‌సైట్‌లో చూడాలని ప్రభుత్వం తెలిపింది.

## సంస్కరణలు పూర్తయ్యాయి.. ఇక 100 శాతం ఫలితాలే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి -** ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ప్రజాప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు పూర్తయ్యాయని, ఇప్పుడు పూర్తిగా అభ్యసన ఫలితాలపైనే దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు.గత ఏడాది సంస్కరణల ఫలితంగా అద్భుతమైన ఫలితాలు వచ్చాయని, అయితే ఇది తొలిమెట్టు మాత్రమేనని లోకేశ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ఫలితాలతో సంతృప్తిగా లేరని, నూరు శాతం ఫలితాలనే ఆశిస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయుల క్షేత్రస్థాయి సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు ఇకపై ప్రతినెలా ఒక క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశానికి హాజరవుతానని హామీ ఇచ్చారు. విద్యార్థుల్లో ఒత్తిడి లేని విధంగా వినూత్న పద్ధతుల్లో మెళకువలు నేర్పాలని సూచించారు.యువగళం పాదయాత్ర సమయంలో కర్నూలు జిల్లాలో వలస కుటుంబాలను, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను చూసి చలించిపోయానని, అప్పుడే విద్యారంగంలో సంస్కరణలు తేవాలని నిర్ణయించుకున్నానని లోకేశ్ గుర్తుచేసుకున్నారు. విద్యాశాఖ ఎంతో సవాలుతో కూడుకున్నదైనా, సమాజంలో మార్పు విద్య ద్వారానే సాధ్యమని తాను నమ్ముతానని పేర్కొన్నారు.విద్యామంత్రిగా బాధ్యతలు చేపట్టాక 10 వేల పాఠశాలల్లో 'వన్ క్లాస్ వన్ టీచర్' విధానం తెచ్చామని, డీఎస్సీ ద్వారా 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామని వివరించారు. ఈ ఏడాది మరో డీఎస్సీ ద్వారా అదనంగా 3 వేల పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించారు. ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే'గా ప్రకటించడం, ఉత్తమ ఉపాధ్యాయులను శిక్షణ కోసం సింగపూర్, ఫిన్లాండ్ వంటి దేశాలకు పంపడం వంటివి చేపట్టామన్నారు.మారుతున్న కాలానికి అనుగుణంగా పిల్లల ఆలోచనా విధానం కూడా మారుతోందని, వారిని అర్థం చేసుకుని బోధనా పద్ధతుల్లో మార్పులు తీసుకురావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ నేపథ్యంలో నైతిక విలువల ఆవశ్యకతను గుర్తించి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావు గారి ద్వారా ప్రత్యేక పాఠ్యాంశాలు రూపొందించినట్లు తెలిపారు.ఉపాధ్యాయులపై బోధనేతర భారాన్ని పూర్తిగా తగ్గించామని, వారికి అండగా తాను ఉంటానని భరోసా ఇచ్చారు. రాబోయే ఐదేళ్లలో దేశంలోని ఇతర రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా అత్యుత్తమ విద్యావిధానాన్ని రూపొందించడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరక్టర్ బి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.ద

## విశాఖ వేదికగా బ్రిక్స్ దేశాల సదస్సు



**మొదటిపేజీ తరువాయి -** ఇథియోపియా, భారత్, ఇండోనేషియా, ఇరాన్, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణాఫ్రికా, యూఏఈ సహా 11 సభ్య దేశాల మంత్రులు, ఉన్నత స్థాయి ప్రతినిధులు ఈ సమావేశాల్లో పాల్గొంటున్నారు.కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా ఈ రెండు సమావేశాలకు అధ్యక్షత వహిస్తున్నారు. సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు, ఇవాళ ఉదయం బ్రిక్స్ దేశాల ప్రతినిధులు నగరంలోని ప్రఖ్యాత బౌద్ధ వారసత్వ ప్రదేశమైన తోట్లకొండను సందర్శించారు. బంగాళాఖాతానికి అభిముఖంగా ఉన్న ఈ ప్రాంతం ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న గొప్ప సాంస్కృతిక, చారిత్రక వారసత్వాన్ని వారికి పరిచయం చేసింది. ఈ సందర్భంగా ప్రతినిధులు అక్కడ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.'స్థిరత్వం, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత కోసం నిర్మాణం' అనే నినాదంతో ఈ ఏడాది భారత్ బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఇవాళ జరిగిన యువజన మంత్రుల సమావేశంలో యువత అభివృద్ధి, సాధికారతపై ప్రధానంగా దృష్టి సారించారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత, శ్రేయస్సు, సుస్థిర అభివృద్ధి వంటి అంశాలపై చర్చించారు. ఈ భేటీలో బ్రిక్స్ యూత్ మినిస్టీరియల్ జాయింట్ డిక్లరేషన్‌తో పాటు, బ్రిక్స్ యూత్ కోఆపరేషన్ ఫ్రేమ్‌వర్క్‌ను ఆమోదించనున్నారు.రేపు జరగనున్న క్రీడా మంత్రుల సమావేశంలో క్రీడల్లో పరస్పర సహకారాన్ని పునరుద్ఘాటించనున్నారు. ముఖ్యంగా సంప్రదాయ, దేశీయ క్రీడలు, క్రీడా సాంకేతికత, క్రీడా పరికరాల తయారీ, ఆవిష్కరణలు వంటి అంశాలపై చర్చించనున్నారు. ఈ సమావేశం చివరిలో బ్రిక్స్ క్రీడా ఉమ్మడి ప్రకటనను ఆమోదించే అవకాశం ఉంది.ఈ రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సమావేశం కానున్నారు. అలాగే, ద్వైపాక్షిక చర్చలు, బీచ్ రోడ్‌లో బ్రిక్స్ ఫ్రెండ్‌షిప్ సైక్లింగ్ ఈవెంట్, ఆంధ్రప్రదేశ్ సంప్రదాయాలను ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. కేంద్ర సహాయ మంత్రి రక్షా ఖడ్సే, కార్యదర్శులు సునీల్ పలివాల్, హరి రంజన్ రావు ఈ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.


# 48 మందికి జాతీయ ఉపాధ్యాయ పురస్కారాలు

**మొదటిపేజీ తరువాయి -** సంఘటన్, నవోదయ విద్యాలయ సమితి, సైనిక్ పాఠశాలలు, ఆదర్శ గిరిజన పాఠశాలలు, పి.ఎం. శ్రీ పాఠశాలలు వంటి సంస్థలకు చెందిన వారు కూడా ఉన్నారు.2026 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సెప్టెంబర్ 5న ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో 48 మంది పాఠశాల ఉపాధ్యాయులకు జాతీయ ఉపాధ్యాయ పురస్కారాలను ప్రదానం చేయనున్నారు. అలాగే, పురస్కారం అందుకున్న ప్రతి ఒక్కరి అద్భుతమైన కృషి, సేవలను తెలియజేసే లఘు డాక్యుమెంటరీలను కూడా ప్రదర్శిస్తారు. కాగా, ఎంపికైన వారిలో 26 మంది పురుషులు కాగా, 22 మంది మహిళలు ఉన్నారు. దేశవ్యాప్తంగా ఉపాధ్యాయుల కృషిని గుర్తించి, వారి సేవలను గౌరవించేందుకు ఏటా ఈ పురస్కారాలను అందిస్తున్నారు.అవార్డు గ్రహీతల జాబితాలో గోవా నుంచి మహాదేవ్ హనమంత్ షిండే, గుజరాత్ నుంచి నితిన్ కుమార్ మహేంద్రకుమార్ పాఠక్, హరియాణా నుంచి అనిల్ కౌశిక్, హిమాచల్ ప్రదేశ్ నుంచి మంజరి వి. మహాజన్ ఎంపికయ్యారు. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌కు చెందిన జాఫర్ ఆలమ్ ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారానికి ఎంపికయ్యారు. అలాగే, జమ్మూకశ్మీర్ నుంచి మహమ్మద్ అయాజ్ రైనా, మధ్యప్రదేశ్ నుంచి అర్చనా శుక్లా కూడా ఈ ఏడాది జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు. వీరితో పాటు మహారాష్ట్ర, మణిపూర్, మిజోరం, నాగాలాండ్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, సిక్కిం, లద్దాఖ్ తదితర ప్రాంతాల నుంచి కూడా ఉపాధ్యాయులు ఎంపికయ్యారు.జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కోసం ఈ ఏడాది అర్హులైన ఉపాధ్యాయుల నుంచి ఆన్‌లైన్‌లో స్వీయ దరఖాస్తులను స్వీకరించారు. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పోర్టల్ ద్వారా జూన్ 15 నుంచి జులై 20 వరకు దరఖాస్తు ప్రక్రియ జరిగింది. వీటిని పాఠశాల విద్య, అక్షరాస్యత శాఖ మూడు దశల్లో పరిశీలించింది. ముందుగా జిల్లా స్థాయిలో, ఆ తర్వాత రాష్ట్ర స్థాయిలో, చివరగా జాతీయ స్థాయిలో ఎంపిక ప్రక్రియ చేపట్టారు. ఈ విధానం ద్వారా విద్యార్థుల అభ్యున్నతి, పాఠశాల విద్య నాణ్యత మెరుగుదల, వినూత్న బోధనా పద్ధతులు, సమాజంపై ప్రభావం వంటి అంశాల్లో విశేష కృషి చేసిన ఉపాధ్యాయులను గుర్తించి పురస్కారాలను బహుకరించనున్నారు.అయితే, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధాన ఉద్దేశం, దేశంలోని అత్యుత్తమ ఉపాధ్యాయుల ప్రత్యేక సేవలను గుర్తించి గౌరవించడం. అంతేకాదు, తమ నిబద్ధత, కృషి, అంకితభావంతో పాఠశాల విద్య నాణ్యతను మెరుగుపరచడంతో పాటు, విద్యార్థుల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకొచ్చిన ఉపాధ్యాయులను ఈ అవార్డులతో సత్కరిస్తారు. కాగా, ఉపాధ్యాయులు కేవలం పిల్లలకు పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా, వారిలో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అయితే, అలాంటి సేవలను జాతీయ స్థాయిలో గుర్తించడం ఈ అవార్డుల ప్రధాన ఉద్దేశం. కాగా, ఈ కార్యక్రమాన్ని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ అధికారిక వెబ్‌కాస్ట్ ప్లాట్‌ఫామ్‌తో పాటు, మంత్రిత్వ శాఖకు చెందిన సోషల్ మీడియా వేదికల్లోనూ ఇతర ప్రసార కార్యక్రమాల్లోనూ వీక్షించవచ్చు. మొత్తంగా 48 మంది అత్యుత్తమ ఉపాధ్యా అవార్డుకు ఎంపికయ్యారు. రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులను అందుకోనున్నారు.

# ఫ్రాన్స్‌లో తొలి హిందూ ఆలయం

**మొదటిపేజీ తరువాయి -** ఫ్రాన్స్‌లో హిందూ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ మొట్టమొదటి భారీ హిందూ దేవాలయం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. పారిస్‌లోని బుస్సీ-సెయింట్-జార్జెస్ ప్రాంతంలో బీఏపీఎస్ (బోచాసన్వాసి అక్షర్ పురుషోత్తం స్వామినారాయణ్ సంస్థ) నిర్మించిన ఈ స్వామినారాయణ్ హిందూ మందిరాన్ని సెప్టెంబర్ లో అంగరంగ వైభవంగా ప్రారంభించనున్నారు. ఈ చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 2 నుంచి 14వ తేదీ వరకు 13 రోజుల పాటు 'ఫెస్టివల్ ఆఫ్ కల్చర్' పేరిట ప్రత్యేక సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించనున్నారు.ఈ ప్రారంభోత్సవ వేడుకలను బీఏపీఎస్ ఆధ్యాత్మిక గురువు మహంత్ స్వామి మహారాజ్ తన ఆశీస్సులతో పర్యవేక్షించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు, శ్రేయోభిలాషులు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ ఆలయ ప్రారంభోత్సవం, సాంస్కృతిక ఉత్సవాల గురించి ప్రపంచవ్యాప్తంగా ఉన్న సత్సంగ సభల్లో మార్చి, ఏప్రిల్ నెలల్లోనే బీఏపీఎస్ అధికారికంగా ప్రకటించింది. యూకే, యూరప్ దేశాల బీఏపీఎస్ హెడ్ యోగవివేక్‌దాస్ స్వామి ప్రత్యేక వీడియో సందేశం ద్వారా ఈ ఆలయ చారిత్రక ప్రాధాన్యతను, ఉత్సవాల వివరాలను తెలియజేశారు.ఈ ఆలయ నిర్మాణంలో ఒక విశేషం ఉంది. ఆలయానికి అవసరమైన రాళ్లను భారత్ నుంచి ఫ్రాన్స్‌కు తరలించడం జరిగింది. ఈ రాళ్లను మన దగ్గర శిల్పులతో చెక్కించి, వాటిని అక్కడ ఆలయ నిర్మాణంలో ఉపయోగించడం జరిగింది. "ఈ ఆలయం భారతదేశంలో తయారై, ఫ్రాన్స్‌లో నిర్మించబడింది. ఇది మాకు ఎంతో గర్వకారణం" అని ఫ్రాన్స్‌లోని ప్రవాస భారతీయురాలు భావి పరేఖ్ ఆనందం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన తర్వాత ఇప్పుడు ఈ ఆలయ ప్రారంభోత్సవం తమకు మరో ముఖ్యమైన సందర్భమని ఆమె తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ సమాజం ఈ ఆలయాన్ని సందర్శించాలని బీఏపీఎస్‌తో అనుబంధం ఉన్న మరో ప్రవాస భారతీయుడు ఆహ్వానించారు. సెప్టెంబర్‌లో జరిగే 13 రోజుల కార్యక్రమాలకు అందరూ హాజరు కావాలని ఆయన కోరారు.ఆలయ ప్రారంభోత్సవానికి ఇప్పటికే శిఖరాలు, మధ్య గోపురంపై 'కలశ', 'ధ్వజ దండ పూజలు' వంటి పవిత్ర కార్యక్రమాలను నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య శాంతి, సామరస్యం, శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మహంత్ స్వామి మహారాజ్, సీనియర్ స్వాములు, భక్తులు 'పారిస్ మందిర్ మహోత్సవని జై!' అంటూ తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ ఆలయ ప్రారంభంతో ఫ్రాన్స్‌లోని హిందూ సమాజ చరిత్రలో ఒక నూతన అధ్యాయం ప్రారంభం కానుండగా, ఇది సందర్శకులకు గొప్ప ఆధ్యాత్మిక, సాంస్కృతిక అనుభూతిని అందిస్తుందని భావిస్తున్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి కొండా సురేఖ క్షమాపణ చెప్పాలి




**మొదటిపేజీ తరువాయి -** సురేఖ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ వ్యాఖ్యలపై శుక్రవారం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ కూడా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు మీడియా సమావేశం నిర్వహించి, కొండా సురేఖ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.సీఎం రేవంత్‌రెడ్డికి మంత్రి కొండా సురేఖ, ఆమె కుమార్తె క్షమాపణ చెప్పాలని విప్ విజయరమణారావు డిమాండ్ చేశారు. గౌరవనీయమైన పదవిలో ఉన్న వ్యక్తి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, కుమార్తె మాట్లాడితే బాధ్యత ఉండదా అని ప్రశ్నించారు. కొండా సురేఖ వివరణతో పార్టీ సంతృప్తి చెందకపోతే ఎలాంటి చర్య తీసుకోవడానికైనా పార్టీ వెనుకాడదని హెచ్చరించారు."మీకు మంత్రి పదవి ఇచ్చి, సముచిత స్థానం కట్టబెడితే ఇవాళ మీరు, మీ కుటుంబం ఈ రకంగా మాట్లాడుతున్నారు. మీరు ఒకసారి దానిపై ఆలోచించండి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి బేషరతుగా క్షమాపణ చెప్పాలి. మీ కుమార్తె సుస్మితతోనూ క్షమాపణ చెప్పించాలి.కొండా సురేఖ ఇప్పటికైనా ఆత్మవిమర్శ చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ విప్ ఆది శ్రీనివాస్ సూచించారు. కొండా సురేఖ, రాజగోపాల్‌రెడ్డి, చిన్నారెడ్డి ఎవరైనా పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడటం సరికాదన్నారు. 'కాంగ్రెస్ టీమ్ 66 మంది. మా టీమ్‌పై కుట్ర జరుగుతోంది, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మేము అండగా ఉన్నాం' అని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు."బీఆర్ఎస్ పార్టీ నేతలు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపైన దుష్ప్రచారం చేస్తున్నారు. అనేక కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారు. ఇవన్నీ మేము తిప్పి కొడుతున్నాం. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మా నాయకుడు, ఎటువంటి వ్యక్తిగత ఆరోపణలు మేము సహించాం. అది చిన్నారెడ్డి కావచ్చు, రాజ్‌గోపాల్‌రెడ్డి కావొచ్చు, కొండ సుష్మిత అయినా మేము సహించం. కేసీఆర్‌ను రేవంత్‌రెడ్డి గద్దె దింపారని, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని ప్రభుత్వ విప్‌లు పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిని ఆపేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారన్నారు. కొండా సురేఖకు సొంత జిల్లా నాయకులతో కూడా సఖ్యత లేదని తెలిపారు.

## అక్రమ భవనాలన్నీ కూల్చేస్తాం




**మొదటిపేజీ తరువాయి -** పరిస్థితిని సమీక్షించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ కట్టడాలన్నింటినీ నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తామని హెచ్చరించారు.కేవలం 50 గజాల స్వల్ప విస్తీర్ణంలో నిబంధనలకు విరుద్ధంగా ఏడంతస్తుల భవనాన్ని నిర్మించడమే కాకుండా, దానిపై అదనంగా పెంట్‌హౌస్‌ను కూడా నిర్మించడం వల్లే ఈ ప్రమాదం సంభవించిందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. బిల్డర్ సాజిద్ నిర్మించే భవనాలన్నీ అత్యంత నాసిరకంగా ఉంటాయని స్థానికులు ఆరోపిస్తున్నట్లు కమిషనర్ ఈ సందర్భంగా వెల్లడించారు.అంజయ్య నగర్ ప్రాంతంలో ఇటువంటి అక్రమ నిర్మాణాలు అనేకం ఉన్నాయని, కనీసం సెట్‌బ్యాక్‌లు కూడా పాటించకుండా బహుళ అంతస్తుల భవనాలను నిర్మించారని రంగనాథ్ పేర్కొన్నారు. నాలాలను ఆక్రమించి ఇష్టారాజ్యంగా కట్టడాలు చేపట్టారని, వీటిలో అధిక శాతం ప్రస్తుతం హాస్టళ్లుగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న ఆయా భవనాలను యజమానులు వెంటనే ఖాళీ చేయాలని ఆయన ఆదేశించారు. త్వరలోనే ఈ ప్రాంతంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన అన్ని భవనాలను కూల్చివేస్తామని కమిషనర్ స్పష్టం చేశారు.

## భద్రాచలం పట్టణంలో ఆటోలు బంద్‌ను జయప్రదం చేయండి



**భద్రాద్రి జిల్లా ఆగస్టు 22 (తొలి వార్త) :** భద్రాచలం టౌన్ ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల23 అర్ధరాత్రి నుంచి 24వ తేదీన నిర్వహించనున్న బంద్‌ను జయప్రదం చేయాలని భద్రాచలం టౌన్ జేఏసీ ప్రెసిడెంట్ మర్మం శంకరన్న పిలుపునిచ్చారుఉచిత బస్సు ప్రయాణం ప్రభావంతో ఆటో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని అలాగే ఆర్టీసీ ఆటోలుఆటో సర్వీసుల వల్ల ఎదురవుతున్న సమస్యలనుపరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు అదేవిధంగా విధి నిర్వహణలో లేదా ఆటో వృత్తిపై ఆధారపడి జీవిస్తూ మరణించిన ఆటో కార్మికుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందించాలని కోరారు.ఆటో కార్మికులసమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి కుటుంబాలకు భరోసా కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న ఈనెల23 అర్ధరాత్రి నుంచి 24వ తేదీ బంద్‌కు ఆటో కార్మికులు ప్రజలు సహ కరించి జయప్రదం చేయాలని మర్మం శంకరన్న కోరారుప్రధాన డిమాండ్లు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో కార్మికులపై పడుతున్న ప్రభావాన్ని,పరిష్కరించాలిఆర్టీసీ ఆటోల వల్ల ఆటో కార్మికులకు, కలుగుతున్న ,ఇబ్బందులనుపరిష్కరించాలిమృతి చెందిన ఆటో కార్మికుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందించాలి.ఆటో కార్మికులసమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి.

## శ్రీ సీతారామ ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**భద్రాద్రి జిల్లా ఆగస్టు 22 (తొలి వార్త) :** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనులను భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం, వెంకట్రావు, పరిశీలించారు.ఆలయ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, సంబంధిత శాఖ అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు సూచిస్తూ, పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎమ్మెల్యే తెల్లం, వెంకట్రావు, తెలిపారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను సమయాను కూలంగా పూర్తి చేయాలని ,దగ్గరుండి, పర్యవేక్షించారు.ఆలయ అభివృద్ధి పనులు వేగవంతం చేసి, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జీవో 97ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి

### విద్యార్థుల హక్కుల కోసం పోరాటం ఆగదు!

### బీఆర్ఎస్ యువజన నాయకుడు గద్దల రామకృష్ణ



**భద్రాద్రి జిల్లా ఆగస్టు 22 ( తొలి వార్త) :** పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్‌కు నష్టం కలిగించేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 97ను తక్షణమే రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మణుగూరు పట్టణ కేంద్రంలో ప్రధాన సెంటర్ నందు బీఆర్ఎస్ యువజన,విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ,ధర్నా,నిర్వహించారు.బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు భారీగా తరలివచ్చారు. ప్రభుత్వం వెంటనే జీవో 97ను రద్దు చేయాలని నినాదాలు చేస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు గద్దల రామకృష్ణ మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్‌ను దెబ్బతీసే నిర్ణయాలను ప్రభుత్వం తక్షణమే,ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే చూస్తూ ఊరుకోబోమని, అవసరమైతే పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.“విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటం ఆడొద్దు.. జీవో 97ను వెంటనే రద్దు చేసి న్యాయం చేయాలి” అని గద్దల రామకృష్ణ డిమాండ్ చేశారు.“విద్యార్థుల భవిష్యత్ కోసం ఉద్యమిద్దాం.. జీవో 97 రద్దు,అయ్యే,వరకు,పోరాడుదాం” అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన, విద్యార్థి విభాగాల నాయకులు, కార్యకర్తలు, పాలిటెక్నిక్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

### చిరంజీవి అభిమాన సంఘం మండల అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో

## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి 71 వ జన్మదిన వేడుకలు



**భద్రాద్రి జిల్లా ఆగస్టు 22 (తొలి వార్త) :** అశ్వాపురం మండల కేంద్రంలోని సెయింట్ థామస్ చర్చి లో మాజీ కేంద్రమంత్రి మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదిన, వేడుకలు ఘనంగా జరిగాయి. జన్మదిన వేడుకలను శనివారం చిరంజీవి అభిమాన సంఘం మండల అధ్యక్షుడు మడిపల్లి రమేష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్,చేసి, అభిమానులకు మిఠాయిలు ఉంచారు. అనంతరం, నిరుపేద కుటుంబాలకు వికలాంగులు, వృద్ధులకు 25 కేజీల బియ్యం, పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి,అభిమానాన్ని,చాటుకున్నారు.ఈ సందర్భంగా చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు మడిపల్లి రమేష్ మాట్లాడుతూ, మెగాస్టార్ చిరంజీవి సేవా స్ఫూర్తితో ప్రతి సంవత్సరం అభిమానుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు,నిర్వహిస్తున్నామని తెలిపారు. పుట్టినరోజు వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా నిరుపేదలు,కి వృద్ధులు, వికలాంగులకు అండగా నిలవడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి సతీష్, అద్దంకి పాపారావు, శెట్టి సురేష్, కర్కపల్లి డేవిడ్, మేకల భాస్కర్, సిస్టర్ మార్త, సత్యవతి, బానోత్ విజయ్, రాసాల లింగస్వామి, చిరంజీవి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియపై డీసీసీ నిర్వహించిన జనరల్ మీటింగ్ లో పాల్గొన్న చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ నాయుడు



**భద్రాద్రి జిల్లా ఆగస్టు 22 (తొలి వార్త) :** డీసీసీ ప్రెసిడెంట్ తోట దేవి ప్రసన్న ఆదేశాల మేరకు, సర్ ప్రక్రియ రెండో దశలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జనరల్ మీటింగ్‌లో చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ నాయుడు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాబోయే 10 రోజుల పాటు బూత్ ఏజెంట్లు తమకు కేటాయించిన బూత్‌ల పరిధిలోని ఓటర్ లిస్టులను పూర్తి స్థాయిలో, సక్రమంగా తనిఖీ చేసి, ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ సోడి చలపతి పాల్గొని, ప్రతి బూత్ పరిధిలోని ఓటర్ లిస్టులను క్షుణ్ణంగా పరిశీలించి, సర్, ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేసేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో ముందుకు సాగాలని అలాగే గ్రామస్థాయిలో పార్టీ కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ, సర్, ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# టి.బి పేషంట్లకు పౌష్టికాహార కిట్ల పంపిణీ...!

### లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ట్రస్ట్ చౌటుప్పల్ డాక్టర్స్ అసోసియేషన్ మరియు బద్దం లింగారెడ్డి సౌజన్యంతో పంపిణీ





**చౌటుప్పల్,ఆగష్టు22 (తొలివార్త):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని లయన్స్ క్లబ్ అఫ్ చౌటుప్పల్ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా అధ్యక్షతన చౌటుప్పల్ డాక్టర్స్ అసోసియేషన్ మరియు బద్దం లింగారెడ్డి సౌజన్యంతో చౌటుప్పల్ లోని టి.బి.(క్షయ)వ్యాధితో బాధపడుతున్న పేషెంట్లకు పౌష్టిక ఆహార కిట్లను యాదాద్రి భువనగిరి జిల్లా డిఎంహెచ్ఓ ఎం.మనోహర్ ముఖ్య అతిథిగా విచ్చేసి,వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ ఆయన సందర్భంగా మాట్లాడుతూ..

టి.బి. వ్యాధితో బాధపడుతున్న వారు వైద్యుల సూచన ప్రకారం మందులను క్రమం తప్పకుండా తీసుకోవడంతోపాటు, శరీరానికి అవసరమైన పోషకాలను అందించి పౌష్టిక ఆహారం తీసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు.పేద మరియు ఆర్థికంగా వెనుకబడిన టిబి పేషెంట్లకు అండగా నిలిచి,వారి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడేందుకు తమ వంతు సహకారం అందించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు పేర్కొన్నారు.విశిష్ట అతిధి చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. సమాజంలో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న రోగులకు సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,దాతలు,వైద్యులు,స్వచ్ఛంద సంస్థలు కలిసి పని చేస్తే మరింత మందికి ఆరోగ్య సేవలు అందించవచ్చు అని తెలి పారు. దేశంలో పోలియోను ఏ విధంగా అయితే నివారించగలిగామో అదేవిధంగా టిబి వ్యాధిని కూడా నివారించేంతవరకు సేవా కార్య క్రమాలు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆర్గ నైజర్ వంశీ,లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ ఉప్పు ఆంజనేయులు,ట్రస్టు కార్య దర్శి మోగుదాల రమేష్ గౌడ్,కోశాధికారి గోశిక కరుణాకర్, లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఎండి అతహర్ పాషా,చౌటుప్పల్ డాక్టర్స్ అసో సియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్రావు,డాక్టర్ అవ్వారి శ్రీనివాస ప్రసాద్, డాక్టర్ సుమన్ కళ్యాణ్,డాక్టర్ కాటంరాజు,దాచేపల్లి రాజు గుప్తా, బత్తిని రఘు గౌడ్,బద్దం లింగారెడ్డి,చిలువేరు మంగయ్య, కాసుల వెంకటేశం,వేముల నరసింహ,కొసనం రాంరెడ్డి,కటకం ప్రశాంత్, నాంపల్లి రమేష్,లక్ష్మణ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి ప్రత్యేక కోర్టుకు హాజరైన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి




**భువనగిరి ఆగస్టు 22, (తొలి వార్త) :** యాదాద్రి భువనగిరి జిల్లా గతంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించిన రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన కేసు విచారణలో భాగంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శనివారం నాంపల్లి ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. కేసు విచారణలో భాగంగా బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ కాకునూరి మహేందర్, కాంగ్రెస్ నాయకులు ఎడుమేకల మహేష్ యాదవ్ తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

## హెజెలో ఫార్మా ప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**పోచంపల్లి । ఆగస్టు 22, (తొలి వార్త) :** యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం దొతిగూడెంలోని హెజెలో ఫార్మా కంపెనీలో శుక్రవారం రాత్రి రియాక్టర్ పేలుడు సంభవించి ఇద్దరు కార్మికులు మృతి చెందిన ఘటనపై భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులను శనివారం గాంధీ ఆసుపత్రిలో పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గతంలోనూ ఈ కంపెనీలో ప్రమాదాలు చోటుచేసుకున్న నేపథ్యంలో ఘటనను తీవ్రంగా పరిగణించిన ఎమ్మెల్యే, భువనగిరి జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే యశోద, సన్‌రైజ్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న ప్రమాద బాధితుల ఆరోగ్య పరిస్థితిపై ఎమ్మెల్యే ఆరా తీశారు. బాధితులకు మెరుగైన వైద్యం అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవడంతో పాటు, కంపెనీ యాజమాన్యం నుంచి తగిన ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరారు. ఎమ్మెల్యే వెంట పోచంపల్లి నాయకులు పాక మల్లేష్ యాదవ్, కళ్లెం రాఘవ రెడ్డి, సామ మోహన్ రెడ్డి, అంబరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ విజయవంతానికి సమన్వయ సమావేశం



**రామన్నపేట। ఆగస్టు 22(, తొలి వార్త) :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హాలులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణకు సంబంధించి సమన్వయ సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 12, 2026 శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్న నేపథ్యంలో అధిక సంఖ్యలో కేసులను రాజీ మార్గంలో పరిష్కరించి, కక్షిదారులకు త్వరితగతిన న్యాయం అందించాలనే ఉద్దేశంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్ జి. సబిత అధ్యక్షత వహించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శిరీష, అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి. రత్నకుమారి, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ జడ్జి డి. సత్యయ్య పాల్గొన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన కేసులను గుర్తించి, సంబంధిత పక్షాలతో సమన్వయం చేసుకుంటూ వీలైనన్ని ఎక్కువ కేసులను స్నేహపూర్వకంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో చర్చించారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కారం కావడంతో సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు కక్షిదారులకు త్వరితగతిన న్యాయం లభిస్తుందని న్యాయమూర్తులు పేర్కొన్నారు. సమావేశానికి రామన్నపేట సబ్-ఇన్‌స్పెక్టర్, మోత్కూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌తో పాటు కోర్టు కానిస్టేబుళ్లు హాజరయ్యారు. జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు న్యాయశాఖ, పోలీసు శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, కేసుల పరిష్కారానికి అవసరమైన సహకారం అందించాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులను రాజీ ద్వారా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు, న్యాయవాదులు, కక్షిదారులు సహకరించాలని మండల న్యాయ సేవా కమిటీ, రామన్నపేట కోరింది.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వెంకటరమణ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**భద్రాద్రి జిల్లా ఆగస్టు 22 (తొలి వార్త) :** భద్రాచలం ఏరియా హాస్పిటల్‌లో పోస్టుమార్టం నిమిత్తం ఉంచిన నడికుడి గ్రామానికి చెందిన కురుసం వెంకటరమణ పార్థివదేహాన్ని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, సందర్శించి నివాళులర్పించారు.శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకటరమణ అక్కడికక్కడే మృతి చెందడం పట్ల ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మనోధైర్యం కల్పించారు.ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఆయనతోపాటు పార్టీ నాయకులు అన్నెం సత్యనారాయణమూర్తి (సత్యాలు)తదితరులు ఉన్నారు.

## కొమ్మాయిగూడెం జెడ్ పి హెచ్ ఎస్ లో విద్యార్థులకు చట్టపరమైన అవగాహన



**రామన్నపేట। ఆగస్టు 22,( తొలి వార్త) :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కొమ్మాయి గూడెం గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టపరమైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రామన్నపేట అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి. రత్నకుమారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రగ్స్, మాదకద్రవ్యాల దుర్వినియోగం, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, పోక్సో చట్టం, సైబర్ భద్రత, గుడ్ టచ్--బ్యాడ్ టచ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థను నిరోధించాలని సూచించారు. పోక్సో చట్టం ద్వారా బాలలకు కల్పించిన రక్షణలు, గుడ్ టచ్--బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు వివరించారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో చైల్డ్ హెల్ప్‌లైన్ 1098ను సంప్రదించాలని తెలిపారు. మైనర్లు వాహ నాలు నడపకూడదని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ ఎం.ఏ. మజీద్, సీనియర్ అడ్వకేట్ పి. జగతయ్య, అడ్వకేట్ యాదాసు యాదయ్య, అడ్వకేట్ మామిడి వెంకట్ రెడ్డి, జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఇలాంటి చట్టపరమైన అవగాహన కార్యక్రమాలు విద్యార్థులకు తమ హక్కులు, బాధ్యతలు, చట్టాలపై అవగాహన పెంచి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.

## పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ శ్రేణులు మెగా అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా మెగాస్టార్ జిరంజీవి 71వ పుట్టినరోజు వేడుకలు



**భద్రాద్రి జిల్లా ఆగస్టు 22 (తొలి వార్త) :** కొత్తగూడెం చుంచుపల్లి కేంద్రంలో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు ను పురస్కరించుకుని, తెలంగాణ జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర మాజీ హెల్త్ డైరెక్టర్,డా.జి.యస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్.గడల. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, శనివారం, కొత్తగూడెం కేంద్రం లోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ శ్రేణులు, మెగా అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని మాజీ కేంద్రమంత్రి మెగాస్టార్ చిరంజీవి 71 వ పుట్టిన, రోజును, కేక్ కట్ చేసి, వేడుకను ఘనంగా అభిమానులు సందడితో నిర్వహించారు. ఈ సందర్భంగా మెగా అభిమానులకు పవన్ కళ్యాణ్ అభిమానులకు జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలకు స్వీట్లు పంచిపెట్టారు,ఈ వేడుకలను ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా, పలువురు, నాయకులు, అభిమానులు, మాట్లాడుతూ, సినిమా పరిశ్రమలో, అంచలంచెలుగా, కష్టపడి మెగాస్టార్ గా ఎదిగిన చిరంజీవి అందరికీ ఆదర్శప్రాయుడు అని, అభిమానుల హృదయాలలో చెరగని ముద్రలు వేశాడని,వారు,కొనియాడినారు.మెగా అభిమానులు, మాట్లాడుతూ, చిరంజీవి బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేసి లక్షల మందికి ప్రాణం పోసి,వారి ఆధర, అభిమానాలు పొంది గొప్ప మానవత మూర్తి అయ్యినారని,తెలిపినారు. చిరంజీవి ఆయురారోగ్యాలతో, కలకాలం జీవించాలని కోరుతూ ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు, చేయాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు, పవన్ కళ్యాణ్ అభిమానులు జనసేన పార్టీ నాయకులు, మరియు మహిళా సోదరీమణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బుల్లెట్ ద్విచక్ర వాహనాలపై మణుగూరు సీఐ నాగబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు



**భద్రాద్రి జిల్లా ఆగస్టు 22 (తొలి వార్త) :** మణుగూరు పట్టణంలో బుల్లెట్ వాహనాలు, వాహనాల నెంబర్ ప్లేట్లు, పత్రాలు, ట్రాఫిక్ నిబంధన అమలపై సీఐ నాగబాబు ఆధ్వర్యంలో వాహనాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. వాహనదారులు నిబంధనలు ఉల్లంఘించిన, వాహనాల పొగ గొట్టాల ద్వారా పెద్ద శబ్దాలతో రోడ్లపై నడిపిన బుల్లెట్ వాహనా దారులపై కఠిన చర్యలు తీసుకుంటామని, సీఐ నాగబాబు, హెచ్చరించారు.

## అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ బాబు ఆధ్వర్యంలో గ్రామ కమిటీ జాబిత జిల్లా డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నకు అందజేత



**భద్రాద్రి జిల్లా ఆగస్టు 22 (తొలి వార్త) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు,తోటా,దేవి,ప్రసన్న,కి,అశ్వాపురం మండలంలోని 24 గ్రామ పంచాయతీల కాంగ్రెస్ పార్టీ, గ్రామ కమిటీల జాబితాను శనివారం. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు ఆధ్వర్యంలో కమిటీల వివరాలను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తోటా దేవి ప్రసన్నకు అందజేశారు. ఈ సందర్భంగా ఓరుగంటి రమేష్ బాబు, గాదే కేశవరెడ్డి, వారు ఇరువురు మాట్లాడుతూ, మండల పరిధి లోని గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం,నాయకులను, కార్య కర్తల ను సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, పథకాలు,జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,పై ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడమే లక్ష్యంగా కమిటీ లను ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు గాదె కేశవరెడ్డి, ఎస్కే గాలిబ్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వేముల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

తొలివార్త
ఆదివారం 23 - 08 - 2026

## ఎస్సీ హాస్టల్,లో జిల్లా డి ఎస్ సి డి ఓ శ్రీలత ఆకస్మిక తనిఖీలు



**భద్రాద్రి జిల్లా ఆగస్టు 22 (తొలి వార్త) :** మణుగూరు మండలం సమితిసింగారం పరిధిలోని బస్ డిపో వెనుక ఉన్న ఎస్సీ హాస్టల్‌ను జిల్లా డి ఎస్ సి డి ఓ అధికారి శ్రీలత శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, భోజన నాణ్యత, మెనూ అమలు తదితర అంశాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా మాట్లాడిన శ్రీలత.. హాస్టల్‌లో మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? ఆహారం నాణ్యత ఎలా ఉంది? ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల నుంచి పలు వివరాలను సేకరించారు.అదేవిధంగా ఎస్సీ ఇంటర్ కాలేజీ హాస్టల్ విద్యార్థులు, చిన్న పిల్లల హాస్టల్ విద్యార్థులు ఒకే ప్రాంగణంలో ఉండటంతో తరచూ గొడవలు జరుగుతున్నట్లు వచ్చిన వరుస కథనాల నేపథ్యంలో సమస్యను పరిశీలించారు. ఇంటర్ కాలేజీ హాస్టల్ విద్యార్థులను వేరే భవనంలో ఉంచి పర్యవేక్షణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించేందుకు శ్రీలత మణుగూరుకు వచ్చినట్లు తెలిసింది.విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించడంతో పాటు వారి భద్రత, విద్యాభ్యాసానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు సమాచారం. ఈ తనిఖీల ఏ ఎస్ సీడీఓ హనుమంతరావు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కె. నరేష్ కుమార్, ఇంటర్ కాలేజీ హాస్టల్ వార్డెన్‌తో పాటు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాల కోసం వినూత్న వేడుక.. కప్పతల్లికి జలాభిషేకం

**గడపగడపకు కప్పతల్లి ఊరేగింపు.. వానలు కురవాలని గ్రామ ప్రజల ప్రార్థనలు**



**గుర్రంపోడు ఆగస్టు 22 (తొలివార్త) :** గుర్రంపోడు మండలంలోని శాకాశిపురం గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పచ్చగా కళకళలాడాలని కోరు కుంటూ గ్రామ ప్రజలు సంప్రదాయబద్ధంగా కప్పతల్లి ఆట నిర్వహించారు. కప్పలను ఊరేగింపుగా తీసుకెళ్తూ గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి నీళ్లు పోస్తూ, వర్షాలు కురవాలని ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు.గ్రామ వీధుల్లో కప్పతల్లిని ఊరేగిస్తూ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గడపగడపకు వెళ్లిన సందర్భంగా ఇంటి ముందు నీళ్లు పోస్తూ వర్షదేవుడిని ప్రార్థించారు. చిన్నారులు, మహిళలు, యువతతో పాటు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని సంప్రదాయాన్ని కొనసాగించారు.వర్షాలు ఆలస్యం కావడంతో రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు. సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండాలని, బావుల్లో నీటి మట్టం పెరగాలని, పంటలకు సాగునీరు అందాలని వారు ఆకాంక్షించారు.తమ పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారంలో భాగంగా కప్పతల్లి ఆట నిర్వహిస్తున్నామని గ్రామస్తులు పేర్కొన్నారు. వర్షాలు కురిసి గ్రామంలో సంతోషం వెల్లివిరియాలని, రైతుల పొలాలు పచ్చని పంటలతో కళకళలాడాలని కోరుకుంటూ భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగల కృష్ణ, మాజీ సర్పంచ్ శ్రీను, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువత పిల్లలు అందరు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## గుర్రంపోడు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా గంగల కృష్ణ ఎన్నిక.. ఘనంగా సన్మానం



**గుర్రంపోడు ఆగస్టు 22 (తొలివార్త) :** గుర్రంపాడు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా శాకాశిపురం గ్రామా సర్పంచ్ గంగల కృష్ణ ఎన్నికైన సందర్భంగా ఆయ నకు పాల్వాయి గ్రామ సర్పంచ్ బైరెడ్డి సత్య నారా యణ ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సంద ర్భంగా శాలువా కప్పి సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని గ్రామాల అభివృద్ధి, సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం సమన్వయంతో కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు. తనను ఫోరం అధ్యక్షుడిగా ఎన్నుకున్న సర్పంచులకు, సహకరించిన నాయకులు, గ్రామ పెద్దలకు గంగల కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి గ్రామ వార్డు సభ్యుడు గోగు రమేష్, వెంకటాపురం విష్ణు, వెంకటాపురం శ్రీను తదితరులు అభినందనలు తెలియజేశారు.

## హక్కులపై విద్యార్థులకు అవగాహన

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న హుజూర్నగర్ సబ్ కోర్ట్ సివిల్ జడ్జ్ శ్యాంసుందర్**





**సూర్యాపేట (నేరేడుచర్ల ) ఆగస్టు 22తొలి వార్త :** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా ) ఆధ్వర్యంలో మండల న్యాయ సేవా కమిటీ, హుజూర్‌నగర్ కమిటీ సంయుక్తంగా నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ నీరజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి హుజూర్‌నగర్ సబ్‌కోర్టు సివిల్ న్యాయమూర్తి ఎన్. శ్యామ్ సుందర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు న్యాయ సేవలు, ప్రాథమిక హక్కులు, బాధ్యతలు, ఉచిత న్యాయ సహాయం, బాలల హక్కులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ కార్యదర్శి ఆర్ వి రమణారెడ్డి, నేరేడుచర్ల ఎస్ఐ గోపాల్ రెడ్డి, లీగల్ ఎయిడ్ అడ్వకేట్ కాల్వ శ్రీనివాసులు, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వనపర్తి శ్రీనివాసులు, స్టూడెంట్ కౌన్సిలర్ ఎం. గణేష్, అధ్యాపకులు డాక్టర్ ఎం. సైదులు ,ప్రణతి, వెంకన్న, సునీత, నరేందర్, ప్రసాద్, అంజయ్య, నరసింహచారి, వీరు,వెన్నల, జానకిరాంరెడ్డి, అన్వేష్ , వెంకన్న, జాన్ ఆఫ్ ఖాన్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పీడిఎస్ బియ్యం పట్టివేత..

**ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు.. ఎస్సై నాగరాజు..**





**నూతనకల్, ఆగస్టు 22 (తొలి వార్త) :** ప్రభుత్వం సరఫరా చేస్తున్న పిడిఎస్ బియ్యం ను మండల పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ ంగా కొనుగోలు చేసి తరలి స్తున్న ముగ్గురు వ్యక్తులపై శని వారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. మండల పరిధిలోని మిర్యాల గ్రామా నికి చెందిన పిడిఎస్ బియ్యం డీలర్ కృష్ణారెడ్డి వద్ద నుండి సుమారు 25 క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యాన్ని కిలో కు 15 రూపాయల చొప్పున కొనుగోలు చేసి ఆ బియ్యాన్ని అశోక్ లేలాండ్ మినీ గూడ్స్ (నెంబర్ ఎస్ 07-యూజె 0634) వాహనంలో ఆత్మకూర్ (ఎస్) మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన చలమల వీరస్వామి అతని కుమారుడు చలమల లెనిన్ లు మామిండ్ల మడవ గ్రామ శివారులోని కోళ్ల ఫారానికి తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు మిర్యాల గ్రామ శివారులో వాహనాన్ని తనిఖీ చేసి పట్టుకున్నట్లు వారు తెలిపారు.వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 25 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, విక్రయిం చడం,తరలించడం వంటి చర్యలకు పాల్పడితే అట్టి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## శుక్రవారం రాత్రి మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించిన అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు





**భద్రాద్రి జిల్లా ఆగస్టు 22 (తొలి వార్త) :** పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం రాత్రి సందర్శించి మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు,సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, వారు ఇరువురు మాట్లాడుతూ, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, పట్టుదలతో ముందుకు వెళ్తూ ఆయకట్ట రైతులకు మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకం, ద్వారా తుమ్మలచెరువుకి నీరు అందించి,ఆయకట్టు రైతులకు త్వరితగతిన సాగునీరు, పంట పొలాలకు అందించడమే లక్ష్యంగా రాత్రింబవళ్లు అధికారులతో మమేకమై త్వరగా పనులు పూర్తి చేసి రైతులకు నీరు విడుదల చేయాలని లక్ష్యంగా, కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే పాయం, కృషి చేస్తున్నారని,పనులు శరవేగంగా జరుగుతున్నాయని నాయకులు,తెలిపారు.తుమ్మలచెరువుకు నీటిని అందించడంతో పాటు వ్యవసాయ సాగు రైతులకు మేలు జరిగేలా, రైతులలో ఆనందం చూడాలని పంట పొలాలకు సాగునీరు అందించడమే.లక్ష్యంగా రైతు.అభివృద్ధి ధ్యేయంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రాత్రింబవళ్లు, శ్రమిస్తున్నారని వారు అన్నారు. మారెళ్ళ పాడు లో జరుగుతున్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులను, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, జరుగుతున్న పనులపై సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడుతూ, సమీక్షలు, విస్తృత స్థాయి సమావేశాలు అధికారులతో నిర్వహిస్తూ ఎత్తిపోతల పథకం పనులు త్వరగా పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలని సంకల్పంతో శ్రమిస్తున్నారని,నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఊసా అనిల్ కుమార్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్, వేముల విజయ్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కంటెం నవీన్, కంబనీ సత్యనారాయణ మరియు సైట్ ఇన్చార్జి తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల,మేకల పెంపకదారుల 4వ రాష్ట్ర మహాసభలు

**నృత్యాలు,కళారూపాల మధ్య వైభవంగా ప్రారంభమైన రాష్ట్ర మహాసభలు.**

**పెంపకదారులకు రూ.2 లక్షల రుణాలు వెంటనే విడుదల చేయాలి.**

**ప్రభుత్వం ఆదుకోవాలన్న అధ్యక్షకార్యదర్శులు కె.గోపాల్,ఉడుత రవీందర్.**





**మేడిపల్లి,ఆగస్టు 22; (తొలి వార్త) :** తెలంగాణ రాష్ట్ర గొర్రెల, మేకల పెంపకదారుల సంఘం (జీఎంపీఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 4వ రాష్ట్ర మహాసభలు చెంగిచెర్లలో ఘనంగా ప్రారంభ మయ్యాయి.మూడు రోజుల పాటు కొనసాగే ఈ మహాసభల్లో రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన గొర్రెలు,మేకల పెంపకదారులు, సంఘ నాయకులు, ప్రతినిధులు పాల్గొంటున్నారు. మహాసభల అనంతరం రాష్ట్ర నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా చెంగిచెర్ల మండి నుంచి జీజీఆర్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.డప్పు కళాకారులు, వివిధ జానపద నృత్య బృందాలు, సంప్రదాయ కళారూపాల ప్రదర్శనలతో ర్యాలీ ఆకట్టుకుంది. అనంతరం సంఘ జెండాను ఆవిష్కరించి మహాసభలను అధికారికంగా ప్రారంభించారు.కార్యక్రమంలో జీఎంపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కిల్లె గోపాల్, ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ మాట్లాడుతూ గొర్రెలు,మేకల పెంపకం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటిదని పేర్కొన్నారు. పెంపకదారుల అభివృద్ధికి ప్రభుత్వం వెంటనే రూ.2 లక్షల వడ్డీ రాయితీ రుణాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పశుపోషకులకు సులభ రుణాలు అందించి వారిని ఆర్థికంగా ప్రోత్సహించాలని కోరారు.రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన మాంస ఉత్పత్తులు సమృద్ధిగా అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ మహాసభల్లో పెంపకదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మార్కెటింగ్ అవకాశాలు, పశుసంవర్ధక రంగ అభివృద్ధి తదితర అంశాలపై చర్చలు జరగనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల ప్రతినిధులు, మేడ్చల్ జిల్లా సీపిఎం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హెజెలో కంపెనీలో రియాక్టర్ పేలి ఇద్దరు కార్మికుల మృతి

**మరో 9మందికి తీవ్ర గాయాలు ఇద్దరి పరిస్థితి విషమం**





**చౌటుప్పల్,ఆగస్టు22 (తొలివార్త):** యదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం దోతీగూడెం పరిధిలోని హెజెలో కంపెనీలో శు క్రవారం రాత్రి సుమారు 10:30సమయంలో భారీ ప్రమాదం చోటుచేసుకుంది.కెమికల్ రియాక్టర్ పేలడంతో ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం.మరో 9మంది తీవ్రంగా గాయపడగా,వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని కంపెనీ యాజమాన్యం తెలిపారు.శుక్రవారం రాత్రి 10:00 గంటల సమయంలోకంపెనీ కార్మికులు షిఫ్టలు మారే సమయంలో



ఒక్కసారిగా భారీ శబ్దం వినిపించడంతో పాటు మంటలు చెలరేగాయి.పేలుడు శబ్దంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యలు చేపట్టి క్షతగాత్రులను హైదరాబాద్ లోని సన్ రైజ్ హాస్పిటల్ మరియు హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్ కు తరలించి కంపెనీ యాజమాన్యం చికిత్స చేయిస్తున్నారు.చనిపోయిన ఇద్దరి కార్మికులు చెన్ను నాగిరెడ్డి తండ్రి సైదిరెడ్డి చెన్నూరు గ్రామం పెద్దాపురం మండలం నల్గొండ జిల్లా వాసులు,గంగబోయిన నరేష్ చౌడారం గ్రామం ఖమ్మం జిల్లా మృతదేహాలను గాంధీ హాస్పిటల్ మార్చురీ కి తరలించారు.కాగా రసాయన పరిశ్రమల్లో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో భద్రతా ప్రమాణాల అమలుపై అధికారులు కఠినంగా పర్యవేక్షించాలని,కార్మికుల భద్రతను పట్టించుకోకుండా నిర్వహిస్తున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని, ప్రమాదానికి గల కారణాలను పూర్తిస్థాయిలో విచారించాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ భాస్కర్ రెడ్డి,పరిశ్రమల ఇన్స్పెక్టర్,పిసిబి అధికారులు, జిల్లా కార్మిక శాఖ అధికారులు, పరిశ్రమను సదర్శించి ప్రమాదానికి గల కారణాలలపై సమీక్ష నిర్వహిస్తున్నారు.రెండు,మూడు రోజులలో కంపెనీని సీజ్ చేస్తామని తెలిపారు.మృతి చెందిన,గాయపడ్డ కార్మికుల కుటుంబాలకు తగిన పారితోషికం యాజమాన్యం నుండి ఇప్పించి వారికి న్యాయం చేస్తామని జాయింట్ కలెక్టర్ భాస్కర్ రెడ్డి తెలిపారు.

## హరిలాల్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు..



**నూతనకల్, ఆగస్టు 22 (తొలి వార్త) :** మండల పరిధిలోని బక్క హేమ్ల తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోత్ హరిలాల్ శనివారం మృతి చెందగా వారి మృతదేహానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్టమల్లారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ హరిలాల్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగు లోతు కృష్ణ నాయక్,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మూడ్ రవీందర్ నాయక్,ఎస్టీ సెల్ మండల అధ్య క్షులు మూడ్ శంకర్ నాయక్,నాయకులు ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్, గుగులోతు వీరన్న నాయక్, బోల్క సైదులు యాదవ్,బొల్లెపల్లి సాయికుమార్, కారింగుల రవి,జలంధర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ..



**నూతనకల్, ఆగస్టు 22 (తొలి వార్త) :** మండల కేంద్రానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ఇమ్మారెడ్డి లింగారెడ్డి తండ్రి ఇమ్మారెడ్డి ముత్తారెడ్డి శనివారం మృతిచెందగా వారి పార్థివదేహానికి స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కాపా రవికుమార్,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మొగుళ్ల వెంకన్న గౌడ్,వార్డు సభ్యులు దానబోయిన గోవర్ధన్,ఉప్పుల వీరు యాదవ్, సంగినేని సురేందర్, నాయకులు దేవి రెడ్డి వెంకట్ రెడ్డి,ఇమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మూరగుండ్ల సైదులు,బద్దం లింగారెడ్డి,వీరమల్ల యాదగిరి, బత్తిని లింగయ్య,పేరం రమేష్, నకిరేకంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసీ ఏజెంట్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**చౌటుప్పల్,ఆగస్టు22 (తొలివార్త):** ఎల్ఐసీ చౌటుప్పల్ శాఖ ఏజెంట్స్ అసోసియేషన్ యూనియన్ బిఎంఎస్ అనుబంధం సంఘమైన బిఎల్ఐఏఎస్ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.లింగోజిగూడెం ఎన్‌హెచ్-9 సమావేశ మందిరంలో డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మిర్యాల విజయ్‌కుమార్,అధ్యక్షుడు ఏ.బుచ్చిరెడ్డి సమక్షంలో ఎన్నికను నిర్వహించారు.నూతన అధ్యక్షుడిగా గంజి నరహరి, ప్రధాన కార్యదర్శిగా పర్నె శ్రీనురెడ్డి,కోశాధికారిగా చీకూరి వెంకటేశం, ఉపాధ్యక్షులుగా బొంగు రమేష్ గౌడ్, గుర్రం శ్రీనివాస్,సహాయ కార్యదర్శిగా పద్మగోని శ్రీశైలం,డివిజన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా చినుకని మల్లేశం యాదవ్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో పర్నె రాజిరెడ్డి, పి.భాస్కర్‌రెడ్డి, బి.అంజయ్య, సిహెచ్. సైదులు,షణ్ముఖచారి,బత్తుల ప్రభాకర్,అంజయ్య,వి.విజయ్ కుమార్,జనార్దన్, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.


## పిల్లాయిపల్లి పిల్ల కాలువ సర్వే రెండవ రోజు పూర్తి


**రైతుల భూముల్లో మార్కింగ్**

**కాలువకు భూములు ఇస్తున్న రైతులకు ప్రత్యేక ధన్యవాదాలు**

**కాయితి రమేష్ గౌడ్,మాజీ సర్పంచ్, పెద్దకొండూరు**

**బద్దం కొండల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ,పెద్దకొండూరు**





**చౌటుప్పల్,ఆగస్టు22 (తొలివార్త):** చౌటుప్పల్ మండలం పెద్దకొండూరు చెరువుకు పిల్లాయిపల్లి పిల్ల కాలువ ద్వారా సాగునీరు అందించే లక్ష్యంతో కాలువ సర్వే పనులు చేపట్టారు.జిబ్లక్‌పల్లి నుంచి పెద్దకొండూరు చెరువు వరకు కాలువ మార్గాన్ని సర్వే చేయడంతో పాటు,రెండో రోజు మసీదుగూడెం నుంచి జిబ్లక్‌పల్లి వరకు కాలువ సర్వేను పూర్తి చేశారు. శనివారం సర్వేలో భాగంగా రైతుల భూముల్లో కాలువకు సంబంధించిన ప్రాంతాలను గుర్తించి మార్కింగ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు,రెవెన్యూ అధికారులు,గ్రామ రైతులు పాల్గొన్నారు.కాలువ నిర్మాణానికి సహకరిస్తూ తమ భూములను అందించేందుకు ముందుకు వస్తున్న రైతులకు పెద్దకొండూరు మాజీ సర్పంచ్ కాయితి రమేష్ గౌడ్,మాజీ ఎంపీటీసీ బద్దం కొండల్ రెడ్డి లు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రైతుల సహకారంతో కాలువ పనులు త్వరితగతిన పూర్తయి పెద్దకొండూరు చెరువుకు సాగునీరు అందుబాటులోకి వస్తే ఈ ప్రాంత రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని వారు పేర్కొన్నారు.

# ఉషోదయ కాలనీలో రూ.42.50 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్.



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,ఆగష్టు 22,తొలి వార్త ప్రతి నిధి :** కుత్బుల్లాపూర్: గాజులరామారం డివిజన్ పరిధిలోని ఉషోదయ కాలనీలో రూ.42 లక్షల 50 వేల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. తాను గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఉషోదయ కాలనీకి మంజీరా నీటి సరఫరాను మంజూరు చేయించి, కాలనీవాసులకు తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసి కృషి చేయాలని ఆయన సూచించారు.కాలనీవాసులు తమ ప్రాంతంలోని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే, సంబంధిత అధికారులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లి వాటి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఉషోదయ కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందించారు. ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు శాలువాతో కూన శ్రీశైలం గౌడ్ కి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ , స్థానిక డివిజన్ అధ్యక్షుడు ఆంజనేయులు ముదిరాజ్, ఉషోదయ కాలనీ వాసులు నరసింహారెడ్డి, సురేందర్ రెడ్డి, గురు ప్రసాద్, వెంకట్ రెడ్డి, కృష్ణారెడ్డి, విజయ్ కుమార్, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, మహేశ్వర్ రెడ్డి, రమేష్, వీరన్న గౌడ, కోటేశ్వరరావు, యాదగిరి, ధూళిపాల శ్రీనివాసరావు, సోమశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి కి నివాళులు.




**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, ఆగష్టు 22,తొలి వార్త ప్రతి నిధి :** ప్రజా ఉద్యమకారుడు, అనేక ఉద్యమాలకు నేతృత్వం వహించి జాతీయ స్థాయిలో మంచి పేరు సంపాదించి జాతీయ స్థాయిలో పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై పార్లమెంట్ లో పేదల వైపు,కార్మికుల కోసం గళం విప్పి ఎన్నో సంస్కరణలకు కారణమైన సురవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా నేడు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏసురత్నం, మండల కార్యదర్శి స్వామి సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు హైమావతి, ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు,యువజన నాయకులు కీర్తి,రమేష్,మహేష్,సిపిఐ నాయకులు వెంకటేష్, రవి,ఇమామ్,నారాయణ, కనకయ్య, రాములు,జానకిరామ్,నర్సింహ తదితరులు పాల్గొన్నారు

# డబ్ల్యూపిసి తెలంగాణ డెడ్ లిఫ్ట్ నేషనల్ ట్రయిల్స్ 2026 కు ఆహ్వానిస్తూ బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ కి ఆహ్వానం.



**కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, ఆగష్టు 22,తొలి వార్త ప్రతి నిధి :** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కొంపల్లి టార్క్ అండ్ టోన్ ఫిట్నెస్ సభ్యులు ఈనెల 23 అనగా ఆదివారం కొంపల్లి టార్క్ అండ్ టోన్ ఫిట్నెస్ స్టూడియో లో నిర్వహించనున్న డబ్ల్యూపిసి తెలంగాణ డెడ్ లిఫ్ట్ నేషనల్ ట్రయల్స్ - 2026 క్రీడా పోటీలకు ఆహ్వానిస్తూ నిర్వాహకులు ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ. డబ్ల్యూ పిసి పోటీల ద్వారా అత్యుత్తమ లిఫ్టర్లను ఎంపిక చేసి జాతీయస్థాయి ఛాంపియన్ షిప్ డబ్ల్యూపిసి తెలంగాణ తరపున జాతీయస్థాయిల నిర్వహించే ఛాంపియన్షిప్ పాల్గొని తమ సత్తాను చాటుకునేందుకు క్రీడాకారులకు మంచి అవకాశం ఈ పోటీల ద్వారా లభిస్తుందన్నారు. ఈ ఛాంపియన్ షిప్ లో పాల్గొని క్రీడాకారులు అందరికీ శుభాభినందనలు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఉదయ్ కిరణ్, వర్ష, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ట్రినిటీ హైస్కూల్లో బలవర్ధకమైన ఆహార పదార్థాల ప్రదర్శన





**చౌటుప్పల్ ఆగస్టు22 (తొలి వార్త):** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ట్రినిటీ హై స్కూల్ కిడ్స్ జోన్ లో శనివారం కూరగాయలు,పండ్లు ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.ఈ ప్రదర్శనకు స్కూల్ డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ డా:ఉజ్జిని మంజుల చేతుల మీదుగా ఈ ప్రదర్శనను ప్రారంభించారు.అనంతరం డా:ఉజ్జిని మంజుల మాట్లాడుతూ.. వివిధ రకాలైన కూరగాయలు మరియు పండ్లను ప్రదర్శనగా ఉంచి చిన్న పిల్లలకు చూపించడం వల్ల పిల్లలకు వివిధ రకాల కూరగాయల పేర్లు,వివిధ రకాల పండ్లను గుర్తించడం తేలికవుతుందని అన్నారు.అలాగే ఈ ప్రదర్శన చేయడం వల్ల పిల్లలకు కూరగాయల పేర్లు వాటి ఆకారాలను చూసి గుర్తించడము సులువుతుందని వారిలో సృజనాత్మక శక్తి,మానసిక ఆలోచన పెరుగుతుందని అన్నారు.వివిధ రకాల కూరగాయలు మరియు పండ్లను తినడం వలన పిల్లలకు మానసికంగా,శారీరకంగా అభివృద్ధి ఉంటుందని,పిల్లలకు వివిధ రకాల కూరగాయలు పండ్ల ఉపయోగాలు తెలుసుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కేవిబి కృష్ణారావు ,కోఆర్డినేటర్స్ స్వరూప,భార్గవి,మౌనిక, ఉపాధ్యాయినులు భాగ్యలక్ష్మి,ఝాన్సీ,సుమలత, అశ్విని,శిరీష, అరుణ,తదితరులు పాల్గొన్నారు.

# సుధాకర్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి



**తుర్కపల్లి,ఆగష్టు 22 (తొలి వార్త) :** సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంటు సభ్యుడు సురవరం సుధాకర్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని సిపిఐ మండల కార్యదర్శి సిల్వేరు దుర్గయ్య అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ లోనే వామపక్షాల వైపు ఆకర్షితులై విద్యార్థి యువజన సమస్యలతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమ స్య లపై పోరాటాలు చేశారని అన్నారు. కమ్యూనిస్టులు ఈ దేశంలో ఏకం కావాలని అవసరం ఉందని చెప్పి నటువంటి నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో వల్లపు భగవంతు, పకీర నాయక్ పాల్గొన్నారు.

# మహా ధర్నాను ప్రతి ఉద్యోగి పాల్గొని విజయవంతం చేయాలి



**భువనగిరి ,ఆగస్టు 22 ( తొలి వార్త) :** ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఈనెల 27న కలెక్టర్ కార్యాలయం ఎదుట మహా ధర్నాను నిర్వహిస్తున్నట్లు ప్రతి ఉద్యోగి పాల్గొని విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఉద్యోగ జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి కోరారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఉద్యోగ జేఏసీ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పదేపదే హామీ ఇస్తున్న సమస్యల అమలుకు నోచుకోలేక అనేకసార్లు వేచి చూసి చివరికి ముఖ్యమంత్రి స్వయంగా ఉద్యోగ సంఘాలను పిలిచి సుమారు మూడు గంటల పాటు చర్చలు జరిపి స్వయంగా హామీ ఇచ్చినప్పటికీని నేటి వరకు ఎలాంటి అమలుకు నోచుకోలేదని అన్నారు. అందువల్లనే ఉద్యోగులు నేడు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. ఉద్యోగ నగదురైత వైద్యం ఈ హెచ్ ఎస్ పూర్తిస్థాయిలో అమలు జరపాలని, ముఖ్యమంత్రి హామీ మేరకు పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని అమలు చేయాలని, ఉద్యోగులకు రావలసిన ఆరు పెండింగ్ డీఏలను ఒక్కసారి ,ఏక మొత్తంలో విడుదల చేయాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు పరచాలని ఉద్యోగులకు పెన్షనర్లకు రావలసిన పెండింగ్ బిల్లులను ఏకకాలంలో ఏక మొత్తంలో విడుదల చేయాలని, జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని, జీవో 190 ను అన్ని శాఖల్లో అమలు పరచాలని, ఇట్టి సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. ఇట్టి ఆందోళన కార్యక్రమంలో భాగంగా ఈనెల 27 ఉదయం 10:30 కు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వేలాదిమంది ఉద్యోగులతో మహాధర్నా నూతన్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు పరచాలని కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. సెప్టెంబర్ 10వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించాలని సన్నాక సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వము, ముఖ్యమంత్రి పై సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి జి ఈ జెఎసి జిల్లా కో చైర్మన్ పెండెం శ్రీనివాస్, ఎండి ఖాదర్, కే .శ్రీకాంత్, ఎమ్మార్వో కృష్ణ, కే .మోహన్ రెడ్డి, అమరేందర్ రెడ్డి ,ఎం యాదయ్య, ఆర్ శైలజ, కే ఆనంద్, ఎండి ఖజీజ్ అలీ ఖాన్, పి శ్రీకాంత్ రెడ్డి ,వి అశోక్ కుమార్, కె వినోద్ రెడ్డి ,మోయిజున్నిస బేగం, ఎన్ లక్ష్మీ నరసింహారెడ్డి ,మెహతాబ్, సైదులు, ఘనగాని శశికాంత్ గౌడ్, పి శ్రీకాంత్, బి శ్రీనివాసరాజు, బోయ రాములు, జి లింగయ్య, జి శ్రీనివాస్, కే రమేష్ ,వి నరేందర్, కె యశోద, ఎం కృష్ణ, బి బాలరాజు, తదితర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో వర్షపాతం తక్కువ ఉన్నందున చెట్ల పెంపకం చేపట్టాలి



**తుర్కపల్లి, ఆగస్టు 22 ( తొలి వార్త) :** గ్రామాల్లో వర్షపాతం తక్కువ ఉన్నందున చెట్ల పెంపకం చేపట్టాలని డిఆర్డిఓ నాగిరెడ్డి అన్నారు. శనివారం తుర్కపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు నాలుగు మండలాల క్లస్టర్ సాయి అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక మండలాల్లో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా అమలు చేయబడుతున్న పథకాల వివరాలు నమోదు చేయడం రాబోవు రోజుల్లో గ్రామాల్లో ఏ ఏ పనులు చేయాల్సినవి ఉన్నాయని వాటిని చేయడానికి అమౌంట్ అవుతుందని ఆర్డర్ ఆఫ్ ప్రయారిటీ చేసుకోవాలని తెలిపారు. వ్యవ సాయం నీటి సరఫరా విద్యుత్ ఉపాధి హామీ బి బి జి రాంజీ శాఖలపై సమీక్ష నిర్వహించినట్టు తెలిపారు. ఆయా శాఖల ద్వారా అమలు చేయబడుతున్న కార్య క్రమాలను వివరించారు .ఎల్ నినో సమస్య వలన రైతులు సగం వరి పంటను సగం ఆరుపడి తండాలను వేసుకోవాలని తెలిపారు .ఉపాధి హామీ ద్వారా జలసిరి కార్యక్రమం కింద ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పొలానికి పంట కుంట, ఊరికి ఊట కుంటలను ఉపయోగించుకొని నీటి ఎద్దడిని తట్టుకునే ప్రణాళిక చేసుకోవాలని అన్నారు. ఎండిపోయిన బోరుబావులను పునరుద్ధరించాలని, కూలీలతో పనులు వేగవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ,ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఏపీవో లు ఎర్ర నారాయణ ,నరసయ్య, శ్రీలక్ష్మి, ఈసీ లు యశోద, కరుణాకర్, రాజశేఖర్ , టిఏ లు చందు, జ్యోతి, జైపాల్ ,వెంకట్ సాగర్, ఏఈఆర్డబ్ల్యూఎస్ అనంతరెడ్డి, ఏఈ హౌసింగ్ నరేష్, ఏటీఎం రమణ, సీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు

# ఉపసర్పంచ్ మోహనరావు ని ఘనంగా సన్మానం చేసిన సర్పంచ్ తాటి వాణి ఆధ్వర్యంలో



**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు ఆగష్టు 22 ( తొలివార్త ) :** బూర్గంపాడు మండలం కృష్ణ సాగర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఈరోజు పంచాయతీ లో ఉప సర్పంచ్ మోహన్ రావు ని సర్పంచ్ తాటి వాణి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసినారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బూర్గంపాడు మండల ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా మోహన్ రావు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఎంతో సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ తాటి వాణి, పాలక వర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం నాగిరెడ్డి, గ్రామపెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మధ్యాహ్న భోజనం పరిశీలన

## ఉప సర్పంచ్ గుండె వెంకన్న, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో



**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు ఆగస్టు 22 ( తొలివార్త ) :** బూర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనాన్ని ఉప సర్పంచ్ గుండె వెంకన్న పరిశీలించారు. ఈ సందర్భంగా రోగులకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిశుభ్రతను అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడి భోజనం గురించి ఆరా తీశారు.అనంతరం సూపరింటెండెంట్ డాక్టర్ గుర్రం ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న ఆహారం నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ ఉండదని, రోగులకు నాణ్యమైన, వైద్యం, పౌష్టికాహారం అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు నిమ్మల హరీష్,ఉపసర్పంచ్ గుండె వెంకన్న గారు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# భూర్గంపహాడ్ మండల ఉప సర్పంచ్‌ల ఫోరం ఎన్నిక.



**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు ఆగష్టు 22 (తొలివార్త ) :** బూర్గంపాడు మండల కేంద్రంలో సారపాక రైతు వేదిక నందు బూర్గంపాడు మండల ఉప సర్పంచ్ ల ఫోరం ఎన్నిక నిర్వహించినారు. భద్రాద్రి జిల్లా ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు మహంకాళి రామారావు అధ్యక్షతన భూర్గంపహాడ్ మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా బి. మోహన్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అదేవిధంగా ఫోరం నూతన కార్యవర్గంగా - ఉపాధ్యక్షులు: తోటమల్ల వెంకటరమణ

- ప్రధాన కార్యదర్శి: అప్పిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

- ఆర్గనైజింగ్ సెక్రటరీ: పొదేం సుధాకర్

- కోశాధికారి: పండగ సౌజన్య ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

భూర్గంపహాడ్ మండలంలోని ఉప సర్పంచ్‌ల ఐక్యత, హక్కుల సాధన మరియు గ్రామాల అభివృద్ధి కోసం నూతన కార్యవర్గం సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నాము. నూతన కార్యవర్గానికి హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలుతెలియజేశారు.ఈ కార్యక్రమం లో కన్నీదారి రమేష్, మోడెం రాధాకృష్ణ, కేశనపల్లి బేబీ, సున్నం కృష్ణ వేణి, సి హెచ్. కుమారి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో పాలన లేదు.. కొట్లాటలే ఉన్నాయి...!

నలపరాజు రమేష్ బి.ఆర్.ఎస్.వి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు




**చౌటుప్పల్,ఆగష్టు22 (తొలివార్త):** తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా ప్రజలను పూర్తిగా గాలికొదిలేసిందని బి.ఆర్.ఎస్.వి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్ అన్నారు.చౌటుప్పల్ మండల కేంద్రంలో శనివారం బి.ఆర్.ఎస్.వి విద్యార్థి నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ..ప్రభుత్వం అంటే ప్రజలకు అందుబాటులో ఉండి,రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపాలి.కానీ నేడు కాంగ్రెస్ పార్టీలో పరిస్థితి దారుణంగా ఉంది.ముఖ్యమంత్రి నుండి మంత్రుల వరకు,మంత్రుల నుండి ఎమ్మెల్యేల వరకు ఒకరిపై ఒకరు కత్తులు దూసుకుంటున్నారు.

### ప్రజా సమస్యలు పట్టని రేవంత్ సర్కార్

పెండింగ్ లో ఉన్న విద్యార్థుల స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ ఏమైంది? వేలాది మంది పేద విద్యార్థుల భవిష్యత్తును కాంగ్రెస్ ప్రభుత్వం అంధకారంలోకి నెట్టింది.రైతులకు రుణమాఫీ ఏది?నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఏవి? 6 గ్యారెంటీలు ఏమయ్యాయి?మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి ఏమైంది?వీటిపై ఏ ఒక్క మంత్రికి,ఎమ్మెల్యేకి చిత్తశుద్ధి లేదు.వాళ్ళ దృష్టి అంతా కుర్చీల మీద,కమిషన్ల మీదనే ఉంది.కాంగ్రెస్ పార్టీ అంతర్గత కుమ్ములాటల వల్ల తెలంగాణ రాష్ట్ర పరిపాలన పూర్తిగా స్తంభించిపోయింది.కాంగ్రెస్ నాయకులారా మీ కుమ్ములాటలు ఆపి,ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి.లేకపోతే ప్రజలే మీకు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలనను బి.ఆర్.ఎస్.వి తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.రానున్న రోజుల్లో విద్యార్థి,నిరుద్యోగ సమస్యలపై పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.వి మునుగోడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు లింగస్వామి,కార్యదర్శి గుమ్మాల ప్రవీణ్ కుమార్, కార్యదర్శి ముటుకులోజు రాఘవ,పిల్లలమర్రి సాయి,గంగాదేవి శివ,పానుగోతు తరుణ్ నాయక్,గట్టు హరి సుందర్,అరుణ్,ఎండి అత్తు,చామల చింటు,తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి విషాదం.. అక్రమ భవనాలన్నీ కూల్చేస్తాం: హైడ్రా కమిషనర్

గచ్చిబౌలిలో ఏడంతస్తుల భవనం కూలి ఇద్దరి మృతి

ఘటనా స్థలాన్ని పరిశీలించిన కమిషనర్ రంగనాథ్

అంజయ్యనగర్‌లోని అక్రమ కట్టడాలన్నింటినీ కూల్చేస్తామని ప్రకటన

సెట్‌బ్యాక్‌లు లేని భవనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని వెల్లడి



హైదరాబాద్ గచ్చిబౌలిలోని అంజయ్య నగర్‌లో ఏడంతస్తుల భవనం కుప్పకూలిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన నేపథ్యంలో 'హైడ్రా' కమిషనర్ రంగనాథ్ శనివారం ఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ కట్టడాలన్నింటినీ నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తామని హెచ్చరించారు. కేవలం 50 గజాల స్వల్ప విస్తీర్ణంలో నిబంధనలకు విరుద్ధంగా ఏడంతస్తుల భవనాన్ని నిర్మించడమే కాకుండా, దానిపై అదనంగా పెంట్‌హౌస్‌ను కూడా నిర్మించడం వల్లే ఈ ప్రమాదం సంభవించిందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. బిల్డర్ సాజిద్ నిర్మించే భవనాలన్నీ అత్యంత నాసిరకంగా ఉంటాయని స్థానికులు ఆరోపిస్తున్నట్లు కమిషనర్ ఈ సందర్భంగా వెల్లడించారు. అంజయ్య నగర్ ప్రాంతంలో ఇటువంటి అక్రమ నిర్మాణాలు అనేకం ఉన్నాయని, కనీసం సెట్‌బ్యాక్‌లు కూడా పాటించకుండా బహుళ అంతస్తుల భవనాలను నిర్మించారని రంగనాథ్ పేర్కొన్నారు. నాలాలను ఆక్రమించి ఇష్టారాజ్యంగా కట్టడాలు చేపట్టారని, వీటిలో అధిక శాతం ప్రస్తుతం హాస్టళ్లుగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న ఆయా భవనాలను యజమానులు వెంటనే ఖాళీ చేయాలని ఆయన ఆదేశించారు. త్వరలోనే ఈ ప్రాంతంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన అన్ని భవనాలను కూల్చివేస్తామని కమిషనర్ స్పష్టం చేశారు.

## రూ.7,000 కోట్లతో కొత్త ఎల్‌పీజీ పైప్‌లైన్లు.. తెలంగాణకు ప్రయోజనం

రూ.7,000 కోట్లతో ఎల్‌పీజీ పైప్‌లైన్ విస్తరణకు కేంద్రం ఆమోదం

తెలంగాణలోని చర్లపల్లి నుంచి నాగ్‌పూర్ వరకు కీలక మార్గం

దేశవ్యాప్తంగా 1,800 కిలోమీటర్ల మేర కొత్త లైన్ల నిర్మాణం

ప్రాజెక్టును చేపట్టనున్న గెయిల్ ఇండియా లిమిటెడ్

తగ్గనున్న రవాణా ఖర్చులు, ప్రమాదాల ముప్పు



దేశంలో ఎల్‌పీజీ సరఫరా వ్యవస్థను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సుమారు రూ. 7,000 కోట్ల వ్యయంతో ఎల్‌పీజీ పైప్‌లైన్ నెట్‌వర్క్‌ను భారీగా విస్తరించేందుకు పెట్రోలియం, సహజ వాయువు నియంత్రణ మండలి (పీఎన్‌జీఆర్‌బీ) ఆమోదం తెలిపింది. ఈ బృహత్తర ప్రాజెక్టు ద్వారా తెలంగాణ రాష్ట్రానికి గణనీయమైన లబ్ధి చేకూరనుంది. ప్రభుత్వ రంగ సంస్థ గెయిల్ (ఇండియా) లిమిటెడ్ ఆధ్వర్యంలో సుమారు 1,800 కిలోమీటర్ల మేర కొత్త పైప్‌లైన్లను నిర్మించనున్నారు. ఇందులో భాగంగా తెలంగాణలోని చర్లపల్లి నుంచి మహారాష్ట్రలోని నాగ్‌పూర్ వరకు 556 కిలోమీటర్ల పొడవైన పైప్‌లైన్‌ను ఏర్పాటు చేయనున్నారు. దీనితో పాటు ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ నుంచి ఉత్తరాఖండ్‌లోని సితార్‌గంజ్ వరకు (611 కి.మీ.), మహారాష్ట్రలోని శిక్రాపూర్ నుంచి కర్ణాటక, గోవాలోని హుబ్లీ వరకు (633 కి.మీ.) మరో రెండు ప్రధాన మార్గాలను కూడా నిర్మించనున్నారు. ఈ పైప్‌లైన్లు తెలంగాణ, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, కర్ణాటక, గోవా రాష్ట్రాల గుండా వెళతాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే దేశంలోని మొత్తం ఎల్‌పీజీ పైప్‌లైన్ నెట్‌వర్క్ ప్రస్తుతం ఉన్న 7,700 కిలోమీటర్ల నుంచి 9,500 కిలోమీటర్లకు విస్తరిస్తుంది. పైప్‌లైన్ల ద్వారా గ్యాస్ సరఫరాను పెంచడం వల్ల రవాణా ఖర్చులు తగ్గడమే కాకుండా, రహదారులపై ట్రాఫిక్ రద్దీ, ప్రమాదాల ముప్పు కూడా గణనీయంగా తగ్గుతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

# రాత్రంతా ఉంచిన పాల గిన్నెను 2 నిమిషాల్లో ఎలా శుభ్రం చేయాలో మీకు తెలుసా



రాత్రంతా బయట ఉంచిన పాల గిన్నెను శుభ్రం చేయడం నిజంగా కష్టమే. పాలు విరిగిపోయినప్పుడు లేదా పాలతో గిన్నెలో అలాగే ఉంచినప్పుడు పాలకు సంబంధించిన మీగడ గిన్నెకు గట్టిగా అతుక్కుపోతుంది. సాధారణంగా కడగడం చాలా కష్టం. అయితే, ఈ మరకలను సులభంగా తొలగించగల కొన్ని ఇంటి నివారణలు ఉన్నాయి.

**1. వేడి నీరు, బేకింగ్ సోడా :** ముందుగా గిన్నెలో వేడి నీటిని పోసి కాసేపు నాననివ్వండి. తరువాత 1 టీస్పూన్ బేకింగ్ సోడా చల్లుకోండి. కొద్దిసేపు ఆగి స్పాంజ్ లేదా గట్టి బ్రష్ తో రుద్దండి. ఇది ఎండిన పాలు సులభంగా బయటకు రావడానికి సహాయపడుతుంది.

**2.** నిమ్మరసం లేదా వెనిగర్ ఉపయోగించడం నిమ్మరసం లేదా తెల్ల వెనిగర్ సహజ ఆమ్లంగా పనిచేస్తుంది. ఇది పాల ప్రోటీన్ పొరపై బాగా పనిచేస్తుంది. గిన్నెలో నిమ్మరసం లేదా వెనిగర్ పోసి 15-20 నిమిషాలు అలాగే ఉంచండి. తర్వాత స్క్రబ్ చేసి శుభ్రం చేసుకోండి.

**3.** ఉప్పు, వేడి నీరు ఒక సహజ స్క్రబ్బర్. గోరువెచ్చని నీటితో కొంచెం ఉప్పు కలిపి, ఆ నీటితో గిన్నెను నానబెట్టండి. తర్వాత ఎండిన పాలను రుద్దండి.

**4.** ఒక గిన్నెలో కొంచెం డిష్ వాషింగ్ లిక్విడ్, వేడి నీటిని పోసి రాత్రంతా నానబెట్టినట్లయితే, ఉదయం సులభంగా కడగవచ్చు. పాల వాసనను కూడా తొలగిస్తుంది.

**5.** పాత టూత్ బ్రష్ లేదా స్పాంజ్ ఉపయోగించండి . మీ చేతులు చేరలేని మూలల్లో పాత టూత్ బ్రష్ ఉపయోగించండి. ఇది మూలలకు అంటుకున్న ఎండిన పాలను తొలగించడానికి కూడా సహాయపడుతుంది. కడిగిన తర్వాత పూర్తిగా ఆరబెట్టండి. లేకుంటే వాసన అలాగే ఉండవచ్చు. రాత్రిపూట పాల పాత్రను బాగా కడిగితే తర్వాత ఎలాంటి సమస్యలు ఉండవు. పాలను స్టీల్ లేదా గాజు పాత్రలో నిల్వ చేయడం వల్ల శుభ్రం చేయడం సులభం. ఎండిన పాల గిన్నెను రాత్రంతా శుభ్రం చేయడం మొదట్లో కష్టంగా అనిపించవచ్చు. కానీ పైన పేర్కొన్న చిట్కాలను పాటిస్తే అది సులభం అవుతుంది. మీకు కావలసిందల్లా కొంచెం ఓపిక, సరైన విధానం. మీరు క్రమం తప్పకుండా శుభ్రపరచడం కొనసాగిస్తే, భవిష్యత్తులో మీరు అలాంటి సమస్యలను ఎదుర్కోవాల్సిన అవసరం ఉండదు.

# కష్టాలతో విసిగిపోయారా.. నిజంగా జీవితాన్ని గెలవాలంటే ఇలా మారి చూపించండి




జీవితంలో ఎత్తు పల్లాలు అనివార్యం. అవి మనల్ని బలపరిచే మెట్ల వంటివి. వైఫల్యాలను సవాళ్లుగా, విజయాలను ప్రోత్సాహంగా భావించండి. సానుకూల దృక్పథం, కృషి, సహనంతో జీవిత నిచ్చెనను ఎక్కండి. ప్రతి అడుగు మీకు కొత్త గమ్యాన్ని చూపిస్తుంది. ఈ ఎత్తు పల్లాలను స్వీకరించి, మీ జీవితాన్ని విజయవంతంగా, సంతోషంగా మార్చుకోండి. ఇందుకు ఈ సీక్రెట్ టిప్స్ మీకు ఉపయోగపడతాయి. జీవితం ఒక సుదీర్ఘ ప్రయాణం, ఇందులో ఎత్తు పల్లాలు సహజం. విజయాలు, వైఫల్యాలు, సంతోషాలు, బాధలు ఈ ప్రయాణంలో భాగమే. ఈ ఎత్తు పల్లాలు జీవిత మెట్లపై మనం ఎక్కే మెట్ల వంటివి. ప్రతి అడుగు మనల్ని కొత్త అనుభవాల వైపు, బలమైన వ్యక్తిత్వం వైపు నడిపిస్తుంది. జీవితంలోని ఈ ఎత్తు పల్లాలను సానుకూల దృక్పథంతో ఎలా స్వీకరించాలో, అవి మనల్ని ఎలా ఉన్నతంగా నిలబెడతాయో తెలుసుకుందాం.జీవితంలో ప్రతి వ్యక్తి విజయాలను, వైఫల్యాలను ఎదుర్కొంటాడు. విజయం మనలో ఆత్మవిశ్వాసాన్ని నింపితే, వైఫల్యం ఓపికను, సహనాన్ని నేర్పిస్తుంది. ఈ రెండూ లేకపోతే జీవితం రుచిహీనంగా మారుతుంది. ఒక విజయవంతమైన వ్యక్తి కథను చూస్తే, దాని వెనుక అనేక వైఫల్యాలు, సవాళ్లు దాగి ఉంటాయి. ఉదాహరణకు, థామస్ ఎడిసన్ వేల సార్లు విఫలమైన తర్వాతే బల్బును కనుగొన్నాడు. వైఫల్యం అతన్ని ఆపలేదు, బదులుగా కొత్త మార్గాలను చూపించింది.వైఫల్యాన్ని చాలామంది ప్రతికూలంగా చూస్తారు. కానీ, వైఫల్యం అనేది కొత్త పాఠాలను నేర్చుకునే అవకాశం. ఇది మన బలహీనతలను తెలియజేస్తుంది, మనలో మెరుగైన వ్యక్తిని తీర్చిదిద్దుతుంది. ఒక పరీక్షలో విఫలమైన విద్యార్థి మరింత కష్టపడి, తన లోపాలను సరిదిద్దుకుని విజయం సాధిస్తాడు. అదే విధంగా, వ్యాపారంలో నష్టపోయిన వ్యక్తి కొత్త వ్యూహాలతో మరింత బలంగా తిరిగి వస్తాడు. వైఫల్యం మనల్ని నిరాశపరచడానికి కాదు, మనల్ని మరింత దృఢంగా నిలబెట్టడానికి.విజయం అనేది కష్టపడిన వారికి లభించే బహుమతి. ఇది మనలో ఆనందాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది. అయితే, విజయం శాశ్వతం కాదు. దానిని నిలబెట్టుకోవడానికి నిరంతర కృషి, నేర్చుకునే తత్వం అవసరం. ఒక విజయవంతమైన వ్యక్తి తన విజయాన్ని గర్వంగా భావించకుండా, దానిని మరింత ఎదగడానికి ఒక మెట్టుగా భావించాలి. ఉదాహరణకు, ఒక క్రీడాకారుడు ఒక పోటీలో గెలిచిన తర్వాత మరింత కష్టపడి, కొత్త లక్ష్యాలను సాధిస్తాడు.జీవితంలో ఎత్తు పల్లాలను సానుకూల దృక్పథంతో స్వీకరించడం చాలా ముఖ్యం. ఈ క్రింది చిట్కాలు ఈ ప్రయాణంలో సహాయపడతాయి. ప్రతి అనుభవం ఒక పాఠంగా భావించండి. వైఫల్యం వచ్చినప్పుడు నిరాశ చెందకుండా, దాని నుండి నేర్చుకోండి. చిన్న చిన్న లక్ష్యాలను నిర్దేశించుకోండి. ప్రతి లక్ష్య సాధన మీకు ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. విజయం రాత్రికి రాత్రి సాధ్యం కాదు. సహనంతో, క్రమశిక్షణతో ముందుకు సాగండి. కుటుంబం, స్నేహితులు, గురువుల మద్దతు తీసుకోండి. వారి సలహాలు, ప్రోత్సాహం మీ బలాన్ని పెంచుతాయి. ఒత్తిడిని తగ్గించడానికి ధ్యానం, వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించండి.జీవితం అనేది ఒక నిచ్చెన లాంటిది. ప్రతి ఎత్తు, ప్రతి పల్లం ఒక మెట్టు. ఈ మెట్లను ఎక్కడానికి ధైర్యం, సహనం, నమ్మకం అవసరం. ఒక మెట్టు జారినా, మరో మెట్టును గట్టిగా పట్టుకోవడం నేర్చుకోవాలి. ప్రతి అడుగు మనల్ని ఉన్నత శిఖరాల వైపు నడిపిస్తుంది. ఉదాహరణకు, ఒక వ్యాపారి నష్టాలను ఎదుర్కొని, కొత్త వ్యూహాలతో మళ్లీ విజయం సాధించాడు. అదే విధంగా, ఒక విద్యార్థి పరీక్షలో విఫలమై, మరింత కష్టపడి ఉత్తీర్ణత సాధించాడు. ఈ కథలు మనకు ఒకటే చెబుతాయి. మనం ఆగిపోకపోతే ఎత్తు పల్లాలు మనల్ని ఆపలేవు

# ఆవులు ప్లాస్టిక్ తింటే ఏమవుతుందో తెలుసా దీని గురించి మీరెప్పుడైనా ఆలోచించారా




నిత్య జీవితంలో ప్లాస్టిక్ ఒక భాగమైపోయింది. దీని వాడకాన్ని మనం తగ్గించలేకపోతున్నాం. ఆహార వినియోగం, నిల్వ నుంచి ప్రతి దశలో ప్లాస్టిక్‌ను ఉపయోగిస్తున్నాం. అంతేకాదు మనం ప్లాస్టిక్ వాడిన తర్వాత ఎక్కడ పడితే అక్కడ పారేస్తున్నాం కూడా. అయితే మన చుట్టూ ఉన్న జంతువులు తెలియకుండానే ఈ కవర్లను తిని.. ప్లాస్టిక్ ఆరోగ్యాన్ని నాశనం చేస్తుందనేది కాదనలేని సత్యం. అయినప్పటికీ మనం నిత్య జీవితంలో దాని వాడకాన్ని తగ్గించలేకపోతున్నాం. మనం ఆహార వినియోగం, నిల్వ నుంచి ప్రతి దశలో ప్లాస్టిక్‌ను ఉపయోగిస్తున్నాం. అంతేకాదు మనం ప్లాస్టిక్ వాడిన తర్వాత ఎక్కడ పడితే అక్కడ పారేస్తున్నాం కూడా. అయితే మన చుట్టూ ఉన్న జంతువులు తెలియకుండానే ఈ కవర్లను తిని ప్రాణాలు కోల్పోతున్నాయి. ఇందులో ఆవుల సంఖ్య అత్యధికం. ఇది ఇప్పటి సమస్య కాదు.. ఈ సమస్య చాలా సంవత్సరాలుగా ఆవుల పాలిట శాపంగా మారింది. ఆవులు ప్లాస్టిక్ తినడం మంచిది కాదని అందరికీ తెలుసు. కానీ వాటిని ఎలా నిరోధించాలో? ఆవులకు ఎలాంటి ప్రమాదాన్ని కలిగిస్తుందో? చాలా మందికి అవగాహన లేకపోవడం దురదృష్టకరం. ఆవులు ప్లాస్టిక్ తింటే ఏమవుతుందో ఇక్కడ తెలుసుకుందాం.. నేటికీ ప్లాస్టిక్ అనేక పశువుల మరణాలకు కారణమవుతోంది. మేత మేసే సమయంలో ఆవులు రోడ్లపై పడి ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తినే ధోరణి పెరుగుతోంది. ప్లాస్టిక్ తినడం వల్ల చనిపోయిన జంతువుల కళేబరాలను కాకులు, గద్దలు కూడా ముట్టుకోవు. అంతేకాకుండా ఆవులను ప్లాస్టిక్ తినవద్దని మనం చెప్పలేం. వాటికి మానవ భాష అర్థంకాదు. అయితే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ద్వారా మనం ఈ సమస్యను నివారించవచ్చు. మనం వీలైనంత వరకు ప్లాస్టిక్‌లోని ఆహారాన్ని తినాలి. జంతువులకు ఆహారంగా వాటిని పారవేయడం మానేయాలి. అప్పుడే ఇలాంటి సమస్యలు తీవ్రతరం కాకుండా నిరోధించవచ్చు. ఆవులు ప్లాస్టిక్ తింటే ఏమవుతుందంటే..? కడుపులో ప్లాస్టిక్‌లు జీర్ణం కావు. దీనివల్ల పశువులు చనిపోతాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు తినడం వల్ల చనిపోయే జంతువులలో, ఆవుల సంఖ్య మరింత ఎక్కువ. ఆవుల దవడల నిర్మాణం వాటికి ఏమి తింటున్నాయో తెలియదని విధంగా ఉంటుంది. అవి ఆహారాన్ని నమిలినప్పటికీ, వాటి పెదవులు వ్యర్థాలను గుర్తించేంత సున్నితంగా ఉండవు. దీని కారణంగా ఆవులు ప్లాస్టిక్‌ను తింటున్న విషయాన్ని అవి గ్రహించలేవు. పైగా వాటికి వాంతులు చేసుకోవడం రాదు. దీంతో ఆవుల కడుపులో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి ఇతర ఆహారాన్ని తినడానికి వీలు లేకుండా ఉంటుంది. ప్లాస్టిక్ మాత్రమే కాదు చనిపోయిన ఆవుల కడుపులో పదునైన ఇనుప ముక్కలు, మేకులు కూడా కనిపిస్తాయి. ఇటువంటి లోహ వ్యర్థాలు ఆవుల కడుపు, ప్రేగులలోకి ప్రవేశించి వాటి ప్రాణాలను హరిస్తున్నాయి.

# సైలెంట్ కిల్లర్ ప్రాణాలు తీస్తుంది వేసవిలో మీ గుండె జర భద్రం ఎందుకంటే



శీతాకాలంలోనే కాదు, వేసవిలో కూడా గుండె ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.. గుండెపోటు ప్రమాదం వేసవిలో ఎంత ఉంటుందో శీతాకాలంలో కూడా అంతే ఉంటుంది. కాబట్టి, ఇప్పటికే గుండె రోగులుగా ఉన్నవారు వేసవిలో కూడా తమ గుండె ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. వేసవిలో గుండెపై ఎక్కువ ఒత్తిడి కలిగేలా ఎలాంటి పనులు చేయకూడదు.. ఇది కాకుండా, వేసవిలో గుండెపోటు కేసులు.. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇంకా ఏమి చేయాలి.. నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకోండి.. వేసవిలో ఎక్కువసేపు ఎండలో ఉండి కష్టపడి పనిచేసే వారికి గుండెపోటు వచ్చే ప్రమాదం పెరుగుతుంది.. చిన్న నిర్లక్ష్యం కారణంగా మిమ్మల్ని ఆసుపత్రిలో చేర్చే ప్రమాదం ఉంది. అందువల్ల, వేసవితోపాటు శీతాకాలంలో గుండె ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. వేసవిలో మీ ఆహారం, జీవనశైలిలో స్వల్ప మార్పులు చేయడం ద్వారా, మీరు మీ హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. శీతాకాలంలో గుండె ధమనులు ప్రభావితమైనట్లే, వేసవిలో కూడా అవే ప్రభావితమవుతాయి. రెండింటికీ కారణాలు ఖచ్చితంగా భిన్నంగా ఉన్నప్పటికీ.. గుండె సమస్యలు మాత్రం పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు.. కాబట్టి, వేసవిలో కూడా గుండె ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలని సూచిస్తున్నారు.వేసవిలో ఎక్కువసేపు ఎండలో ఉండటం గుండె ఆరోగ్యానికి మంచిది కాదని సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సునీల్ కత్యాల్ అంటున్నారు. ఇది మీ శరీరాన్ని వేడి చేస్తుంది.. ఈ పరిస్థితుల్లో శరీరాన్ని చల్లగా ఉంచడానికి, శరీరంలోని అన్ని భాగాలకు రక్తాన్ని సరఫరా చేయడానికి గుండె ఎక్కువగా పనిచేయాల్సి వస్తుంది. అంటే గుండె వేగంగా కొట్టుకుంటుంది.. దీనివల్ల గుండెపై మరింత భారం పెరుగుతుంది. ఇది కాకుండా, మీరు ఎక్కువగా పని చేస్తే, మీకు చెమట ఎక్కువగా పడుతుంది.. దీంతో మీరు డీహైడ్రేషన్ బాధితుడిగా కూడా మారవచ్చు. అలాంటి పరిస్థితులలో గుండెపై ఒత్తిడి కూడా పెరుగుతుంది. దీని కారణంగా, గుండె రోగులకు ఆంజినా (ఛాతీలో నొప్పి, ఒత్తిడి లేదా బిగుతుగా అనిపించే అనుభూతి), గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంది. అందువల్ల, మీ శరీరం వేడెక్కకుండా కాపాడుకోవడం చాలా ముఖ్యం.. ఎక్కువ వ్యాయామం లేదా పని చేయడం ప్రమాదకరమని వైద్య నిపుణులు చెబుతున్నారు.వేసవిలో మిమ్మల్ని మీరు హైడ్రేటెడ్ గా ఉంచుకోవడం ద్వారా మంచి గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. దీని కోసం, ఎక్కువసేపు ఎండలో ఉండకండి.. మీ ఆహారాన్ని మార్చుకోండి. వేసవిలో చాలా తేలికైన, సులభంగా జీర్ణమయ్యే ఆహారాన్ని తినాలి. ఆహారంలో ఎక్కువ ద్రవ పదార్థాలు ఉండాలి. కాలానుగుణ పండ్లను తినడం ద్వారా కూడా మీరు హైడ్రేటెడ్‌గా ఉండగలరు. దీనితో పాటు, ఎండాకాలంలో మద్యపానం, ధూమపానానికి దూరంగా ఉండాలి.. మద్యం %-% పొగాకు కూడా గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. ఎండలో చల్లగా ఉండటానికి ప్రయత్నించండి. దీనితో పాటు, ఒత్తిడికి దూరంగా ఉండండి. కొన్ని సందర్భాల్లో ఛాతీలో అసౌకర్యం, నొప్పి.. తీవ్ర అలసట.. లాంటివి గమనిస్తే వెంటనే మీ వైద్యుడిని సంప్రదించండి..

# అరటి కాండంలో దాగిన ఆరోగ్య రహస్యం.. కిడ్నీ వ్యాధులున్న వారికి ఇది దివ్యౌషధం



అరటి కాండం జీర్ణక్రియ, మూత్రపిండాల ఆరోగ్యం, బరువు నిర్వహణ, రక్తపోటు నియంత్రణకు అద్భుతమైన ఆహారం. ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్స్ కలిగి వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రోజువారీ ఆహారంలో చేర్చడం ఎంతో ప్రయోజనకరం. మొండి వ్యాధులను సైతం తరిమికొట్టేయగల శక్తి దీనికుంది. పలు రకాల ఆరోగ్య సమస్యలకు దీంతో చెక్ పెట్టేయొచ్చు. ఏ సమస్యలకు ఇది ఎలా పనిచేస్తుందో తెలుసుకుందాం.. వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహజంగా దొరికే ఆహార పదార్థాలు కీలక పాత్ర పోషిస్తాయి. అరటి కాండం అటువంటి ఆరోగ్య గని. ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉన్న ఈ పదార్థం జీర్ణక్రియ, మూత్రపిండాల ఆరోగ్యం, బరువు నిర్వహణకు అద్భుతంగా తోడ్పడుతుంది. సులభంగా లభించే ఈ ఆహారాన్ని రోజువారీ జీవనంలో చేర్చి శరీరాన్ని ఉత్తేజపరుచుకోండి.

### పోషక విలువలు

అరటి కాండం నీటి శాతం (95%) ఎక్కువగా కలిగి తక్కువ కేలరీలు (100 గ్రా.కు 30 కేలరీలు) అందిస్తుంది. ఫైబర్ (1.5-2 గ్రా./100 గ్రా.), పొటాషియం (300-400 మి.గ్రా.), విటమిన్ బి6, విటమిన్ సి సమృద్ధిగా ఉంటాయి. యాంటీఆక్సిడెంట్స్, ఖనిజాలు కలిగి శరీర ఆరోగ్యానికి తోడ్పడుతుంది.

### జీర్ణక్రియకు సహాయం

అధిక ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం నివారిస్తుంది. గట్ బ్యాక్టీరియా సమతుల్యం చేస్తుంది. కడుపు ఉబ్బరం, అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. రోజువారీ ఆహారంలో చేర్చడం జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.

### మూత్రపిండాల ఆరోగ్యం

పొటాషియం, నీటి శాతం అధికంగా ఉండటం మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. కిడ్నీ స్టోన్స్ నివారణకు సహాయపడుతుంది. శరీరంలోని వ్యర్థ పదార్థాలను తొలగిస్తుంది. మూత్ర మార్గ ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రసం రూపంలో తీసుకోవడం ఈ ప్రయోజనాలను పెంచుతుంది.

### బరువు నిర్వహణ

తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ కలిగి బరువు తగ్గడానికి అనువైనది. ఆకలిని నియంత్రిస్తుంది. ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేస్తుంది. ఆహారంలో సలాడ్‌గా, కూరగా చేర్చడం ప్రయోజనకరం.

### రక్తపోటు నియంత్రణ

పొటాషియం రక్త నాళాలను సడలించి రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. యాంటీఆక్సిడెంట్స్ శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. రోజువారీ తీసుకోవడం హైపర్‌టెన్షన్‌ను నియంత్రిస్తుంది.

### ఉపయోగించే విధానాలు

అరటి కాండాన్ని కూరగా, సలాడ్‌గా, రసంగా తీసుకోవచ్చు. రసం తయారీకి కాండాన్ని సన్నగా తరిగి, నీటితో కలిపి జ్యూసర్‌లో వేయండి. కొద్దిగా నిమ్మరసం, ఉప్పు కలపడం రుచిని పెంచుతుంది. కూరలో ఉల్లిపాయలు, మసాలాలతో కలిపి వండవచ్చు.

# వామ్మో ఏనుగు కలలో కనిపించిందా త్వరలో మీకు జరిగేది ఇదేనట



సాధారణంగానే మనందరికీ కలలు రావటం సహజం. అయితే, కొందరికీ కలలో పర్వతాలు .. నదులు .. అడవులు .. జంతువులు కనిపిస్తుంటాయి. అలాంటి కలల్లో అప్పుడప్పుడు పులులు .. సింహాలు, ఏనుగులు కూడా కనిపిస్తుంటాయి. అలాంటి జంతువులు కలలో కనిపించినప్పుడు సాధారణంగానే భయపడుతుంటారు. కొందరు ఆ కలను మరుసటి రోజు ఉదయం ఇతరులతో పంచుకుంటారు. మరికొందరు ఎదుటివారికి చెబితే ఏం జరుగుతుందోననే ఆందోళనకి లోనవుతుంటారు. అయితే కలలో ఏనుగు కనిపిస్తే ఏమౌతుందో తెలుసా..? స్వప్న శాస్త్రం ప్రకారం, కలలు అనేది కొన్ని సంకేతాలను తెలియజేస్తాని చెబుతారు. ఆయా కల ఆధారంగా మంచి, చెడు అంచనా వేస్తారు. కొందరికి కలలో ఏనుగు తరచుగా కనిపిస్తుంది. అయితే మీకు కలలో ఏనుగు వస్తే, మీ దశ తిరగనుందని అర్థం అంటున్నారు జ్యోతిశాస్త్ర నిపుణులు. మీరు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలన్నీ తొలగిపోతాయని అంటున్నారు. స్వప్న శాస్త్రం ప్రకారం, కలలు అనేది కొన్ని సంకేతాలను తెలియజేస్తాని చెబుతారు. ఆయా కల ఆధారంగా మంచి, చెడు అంచనా వేస్తారు. కొందరికి కలలో ఏనుగు తరచుగా కనిపిస్తుంది. అయితే మీకు కలలో ఏనుగు వస్తే, మీ దశ తిరగనుందని అర్థం అంటున్నారు జ్యోతిశాస్త్ర నిపుణులు. మీరు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలన్నీ తొలగిపోతాయని అంటున్నారు.కలలో ఏనుగు కనిపించటంతో ఏదో విధంగా మీకు ధనలాభం గోచరిస్తుందని అర్థం అంటున్నారు నిపుణులు. ఇలాంటి కలలు రావటం అంటే మీరు త్వరగా ధనవంతులు కాబోతున్నారని సంకేతం అంటున్నారు. లేదా మీకు ఎలాంటి ఆర్థిక సమస్యలు ఉండవని ముందుగా మీకు అందుతున్న శుభ సంకేతం అంటున్నారు. కలలో ఏనుగు కనిపించటంతో ఏదో విధంగా మీకు ధనలాభం గోచరిస్తుందని అర్థం అంటున్నారు నిపుణులు. ఇలాంటి కలలు రావటం అంటే మీరు త్వరగా ధనవంతులు కాబోతున్నారని సంకేతం అంటున్నారు. లేదా మీకు ఎలాంటి ఆర్థిక సమస్యలు ఉండవని ముందుగా మీకు అందుతున్న శుభ సంకేతం అంటున్నారు.కలలో ఏనుగు కనిపిస్తే మంచిదేనని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. ఏనుగు కుంభస్థలం .. లక్ష్మీదేవి నివాస స్థానంగా చెబుతారు. అందువలన కలలో ఏనుగు దర్శనం వలన సంపదలు లభిస్తాయని అంటారు. ఏనుగును దర్శించుకోవడం వలన దారిద్ర్యం .. దుఃఖం దూరమవుతాయని జ్యోతిశాస్త్ర నిపుణులు చెబుతున్నారు. కలలో ఏనుగు కనిపిస్తే మంచిదేనని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. ఏనుగు కుంభస్థలం .. లక్ష్మీదేవి నివాస స్థానంగా చెబుతారు. అందువలన కలలో ఏనుగు దర్శనం వలన సంపదలు లభిస్తాయని అంటారు. ఏనుగును దర్శించుకోవడం వలన దారిద్ర్యం .. దుఃఖం దూరమవుతాయని జ్యోతిశాస్త్ర నిపుణులు చెబుతున్నారు.కలలో ఏనుగు కనిపించటం వల్ల వారి జీవితంలో శుభఫలితాలు కలుగుతాయని అంటున్నారు. వారికి జీవితలో అదృష్టం, ఐశ్వర్యం చేకూరతాయని నమ్ముతారు. అంతేకాదు. ఆ సాక్ష్యాత్తు ఆ వినాయకుడి ముఖం కూడా ఏనుగు. అందుకే కలలో ఏనుగు కనిపిస్తే అదృష్టంగా చెబుతారు. కలలో ఏనుగు కనిపించటం వల్ల వారి జీవితంలో శుభఫలితాలు కలుగుతాయని అంటున్నారు. వారికి జీవితలో అదృష్టం, ఐశ్వర్యం చేకూరతాయని నమ్ముతారు. అంతేకాదు.. ఏనుగును గజరాజు అంటారు. ఆ సాక్ష్యాత్తు ఆ వినాయకుడి ముఖం కూడా ఏనుగు. అందుకే కలలో ఏనుగు కనిపిస్తే అదృష్టంగా చెబుతారు. అంతేకాదు.. ఆయా పుణ్య క్షేత్రాల్లో గజ వాహనంగా ఏనుగులు భగవంతుడి సేవలో తరిస్తుంటాయి. గజ ముఖంతోనే వినాయకుడు తొలి పూజలు అందుకుంటూ ఉంటాడు .. అందరి విఘ్నాలను తొలగిస్తూ ఉంటాడు. అలాంటి ఏనుగును కలలోనే కాదు .. బయట చూసినా ఆ ఇంటిల్లిపాదికి మంచి జరుగుతు ఒదని నమ్ముతారు. అంతేకాదు.. ఆయా పుణ్య క్షేత్రాల్లో గజ వాహనంగా ఏనుగులు భగవంతుడి సేవలో తరిస్తుం టాయి. గజ ముఖంతోనే వినాయకుడు తొలి పూజలు అందుకుంటూ ఉంటాడు .. అందరి విఘ్నా లను తొలగిస్తూ ఉంటాడు. అలాంటి ఏనుగును కలలోనే కాదు. బయట చూసినా ఆ ఇంటిల్లిపాదికి మంచి జరుగుతుందని నమ్ముతారు.వామ్మో.. ఏనుగు కలలో కనిపించిందా..? త్వరలో మీకు జరిగేది ఇదేనట..!

# సొంతింటి కోసం డబ్బులు లాభమా నష్టమా



ఇల్లు కొనుగోలు చేయాలన్నా, నిర్మించాలన్నా పెద్ద మొత్తంలో డబ్బులు అవసరమవుతాయి. ఈ క్రమంలోనే ఎక్కువ మంది బ్యాంకుల నుంచి హోమ్ లోన్స్ తీసుకుంటుంటారు. మరికొందరు మాత్రం వడ్డీ రేటు ఎక్కువ, దీర్ఘకాలం చెల్లించాల్సి ఉంటుందని భావిస్తారు. దాంతో పీఎఫ్ ఖాతా ఉన్న చాలా మంది దాని నుంచి రుణం తీసుకోవడానికి ఇంట్రెస్ట్ చూపిస్తారు. ఇల్లు కొనడానికి లేదా నిర్మించడానికి, లేదా ఇంటి డౌన్ పేమెంట్ కోసం తీసుకున్న లోన్‌ను తిరిగి కట్టడానికి ఈపీఎఫ్ అకౌంట్ నుంచి డబ్బు తీసుకోవడానికి అనుమతి ఉంది. అయితే, హౌసింగ్ లోన్ డౌన్ పేమెంట్ కోసం  నుంచి డబ్బు తీసుకోవడం సరైన నిర్ణయం అవుతుందా అవ్వదా అనే విషయాన్ని పీఎఫ్ ఖాతాదారులు తప్పనిసరిగా తెలుసుకోవాలం టున్నారు నిపుణులు. ఇంతకీ, ఇంటి కోసం పీఎఫ్ బ్యాలెన్స్ ఉపయోగించడం మంచిదో కాదో ఇప్పుడు తెలుసుకుందాం. ఎవరైనా ఉద్యోగి ఇల్లు కొనడానికి లేదా స్థలంపై ఇల్లు నిర్మించడానికి ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్స్ స్కీం, 1952 పథకం)లోని సెక్షన్ 68దీ ప్రకారం, నిర్దిష్ట షరతులకు లోబడి తన ఈపీఎఫ్ అకౌంట్‌లోని బ్యాలెన్స్‌ను తీసుకోవచ్చు. ఇంటి కొనుగోలుకు పీఎఫ్ డబ్బులు ఉపయోగిస్తున్నట్లయితే, మీ నిల్వలో 90 శాతాన్ని తీసుకోవచ్చం టున్నారు నిపుణులు. 'రుణమో రామచంద్రా  లోన్లు ఎవరు ఎక్కువ తీసుకుంటున్నారో తెలుసా ఇల్లు మీ పేరు మీద, మీ జీవిత భాగస్వామి పేరు మీద లేదా ఉమ్మడి యాజమాన్యంలో ఉన్నప్పుడు మాత్రమే మీరు హోమ్ లోన్ కోసం ప్రావిడెంట్ ఫండ్ బ్యాలెన్స్‌ను ఉపయోగించవచ్చంటున్నారు. హోమ్ లోన్ కోసం పీఎఫ్ డబ్బును విడతల వారీగా తీసుకోవచ్చని చెబుతున్నారు. అయితే, ఆరు నెలల్లోపు ఇంటి నిర్మాణం కంప్లీట్ అవ్వాలి. గృహ నిర్మాణం కోసం పీఎఫ్ మొత్తాన్ని విత్‌డ్రా చేయడంలో లాభ, నష్టాలు లేకపోలేదని సూచిస్తున్నారు. వీటిని తెలుసుకోవడం ద్వారా మీరు మెరుగైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవచ్చంటున్నారు.బెనిఫిట్స్ ఉదాహరణకు, మీ ్రాఖీ పొదుపును ఉపయోగించడం ద్వారా మీ లోన్ మొత్తాన్ని లేదా నెలవారీ ఈవీలను తగ్గించుకోవడానికి నిధులు తీసుకోవచ్చు. పీఎఫ్ నుంచి డబ్బు తీసుకోవడం వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలలో ఇది ఒకటి. మీరు త్వరగా ఇల్లు కొనడానికి, మీ ఫ్యామిలీకి దీర్ఘకాలిక స్థిరత్వాన్ని కల్పించడానికి కూడా ఈ నిర్ణయం సహా ంయ పడుతుందం టున్నారు నిపుణులు. మీరు ఇంటికి సం బంధించిన దానిలో ఇన్వెస్ట్ చేయడానికి మీ ప్రావిడెంట్ ఫం డ్‌ను ఉపయోగిస్తున్నందున, ఇది మీకు ఆస్తులను, భద్రతను సృష్టి ంచడ ంలో స హాయ పడుతుందని చెబుతున్నారు. మొత్త ంపై పొందే రాబడితో పోలిస్తే ఆస్తి ధరల్లో పెరుగుదల శాతం అధికంగా ఉంటే, ఈ విత్‌డ్రా నిర్ణయం లాభదా యకమే అని చెప ్పవచ్చంటున్నారు. అన్నిటికన్నా,ాఖీలో ఉండేది మీ డబ్బే కాబట్టి, దాని విత్‌డ్రాకు ఎలాంటి రుసుములు/వడ్డీ చెల్లించాల్సిన అవసరం లేదని గుర్తుంచుకోవాలి. నష్టాలు మీఖీ అకౌంట్ నుంచి ముందుగానే డబ్బు తీసుకోవడం వల్ల మీ పదవీ విరమణ నిధి తగ్గిపోతుంది, చక్రవడ్డీ కోల్పోతారంటున్నారు నిపుణులు. మీరు తీసుకునే టైమ్‌ను బట్టి, ంఊా వంటి పన్ను కోతలను కూడా ఎదుర్కోవాల్సి ఉంటుందని చెబుతున్నారు. అంతేకాకుండా,నుంచి డబ్బు తీసుకోవడానికి నిర్దిష్ట నియమాలు/పరిమితులు ఉన్నందున, అవి ప్రతి రుణగ్రహీతకు సరిపోకపోవచ్చని చెబుతున్నారు. మీ రిటైర్మెంట్ తర్వాత ప్రావిడెంట్ ఫండ్ మీకు భద్రతను అందిస్తుంది. అందుకే, దాన్ని ఆ ప్రయోజనం కోసం మాత్రమే ఉంచి, దాని దీర్ఘకాలిక ప్రయోజనాలను ఆస్వాదించడం ఉత్తమం. సరైన నిర్ణయం తీసుకోవడానికి, మీరు ఒక ఆర్థిక సలహాదారు నుంచి సలహాను పొందడం మంచిదని సూచిస్తున్నారు. ప్రత్యామ్నాయ మార్గాలు ప్రస్తుతం ఈపీఎఫ్ మీకు పన్ను రహిత వడ్డీ(8.25%)ని అందిస్తుంది. ఇది ప్రస్తుతమున్న ఉన్న హోమ్ లోన్ వడ్డీ రేటు(సుమారు 8%) కంటే ఎక్కువ. మీ పీఎఫ్(పదవీ విరమణ పొదుపు)ను తాకకుండా మీ హోమ్ లోన్ డౌన్ పేమెంట్‌ను ఏర్పాటు చేయాలనుకుంటే, అనేక ప్రత్యామ్నాయాలు ఉన్నాయని సూచిస్తున్నారు నిపుణులు. ఉదాహరణకు, మీరు ఈ విత్‌డ్రా ప్రత్యామ్నాయాలను ఫాలో అవ్వవచ్చు. ఎఫ్‌డీ లేదా మ్యూచువల్ ఫండ్ల లోన్స్‌పై తక్కువ వడ్డీ రేట్లు ఉంటాయి. కాబట్టి, వీటిపై లోన్ కానీ, ఖాతాలను ఉపసంహరించుకుని కానీ, ఇంటి కొనుగోలుకు ఉపయోగించవచ్చంటున్నారు. కానీ, దీన్ని ఒక వ్యూహంగా కాకుండా, కేవలం ఒక ఆప్షన్‌గా మాత్రమే పరిగణించాలని సూచిస్తున్నారు. మరోవైపు, ఎఫ్‌డీలు, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ వంటి ఇతర పెట్టుబడి మార్గాలతో పోలిస్తే ఈపీఎఫ్ రాబడి ఎక్కువగా ఉన్నట్లయితే, డౌన్ పేమెంట్ కోసం ఇతర మార్గాల ద్వారా నిధులను సమకూర్చుకోవడం బెటర్ అంటున్నారు.చివరిగా ఇంటి కొనుగోలు కోసం విత్‌డ్రా నిధులను సమకూర్చుకోవడానికి ఒక శీఘ్ర మార్గం అయినప్పటికీ, దీన్ని చాలా అవసరమైనప్పుడు మాత్రమే ఉపయోగించాలని చెబుతున్నారు నిపుణులు. అందుకే, డౌన్ పేమెంట్ వంటి అవసరాల కోసం ఇతర ఆర్థిక వనరుల లభ్యతను పరిశీలించిన తర్వాతే పీఎఫ్ నుంచి డబ్బు తీసుకోవడాన్ని ఆఖరి ప్రత్యామ్నాయంగా పరిగణించడం మంచిదని సూచిస్తున్నారు.

# క్రెడిట్ కార్డు బిల్లు సెటిల్ చేస్తున్నారా మీ క్రెడిట్ స్కోర్‌పై ప్రభావం పడొచ్చు

**మొత్తం బకాయి చెల్లిస్తే ఖాతా నమోదు**

**తక్కువ మొత్తంతో ఒప్పందం చేసుకుంటే 'సెటిల్డ్'గా నమోదు**

**'సెటిల్డ్' ఖాతాను రుణదాతలు ప్రతికూలంగా చూసే అవకాశం**



క్రెడిట్ కార్డు బిల్లు భారీగా పెరిగిపోయి.. మొత్తం చెల్లించడం కష్టంగా మారినప్పుడు బ్యాంకులు సెటిల్‌మెంట్ అవకాశం ఇస్తుంటాయి. ఉదాహరణకు రూ.1 లక్ష బకాయి ఉంటే రూ.60 వేలు చెల్లించి ఖాతాను ముగించుకోవచ్చు. వెంటనే ఆర్థిక భారం తగ్గినట్టే అనిపిస్తుంది. కానీ ఇక్కడే ఓ ముఖ్యమైన విషయం ఉంది. బిల్లు మొత్తాన్ని చెల్లించి ఖాతా మూసేయడం, తక్కువ మొత్తంతో సెటిల్ చేయడం రెండూ ఒకటి కాదు. 'సెటిల్డ్' మధ్య తేడా మొత్తం బకాయిని చెల్లిస్తే క్రెడిట్ బ్యూరోలో ఖాతా సాధారణంగా 'క్లోజ్డ్'గా నమోదవుతుంది. బకాయిలో కొంత మాత్రమే చెల్లించి రుణదాత అంగీకరిస్తే 'సెటిల్డ్'గా నమోదు చేస్తారు. రుణదాతలు సెటిల్డ్ ఖాతాలను సాధారణంగా సానుకూలంగా చూడరు. అసలు బకాయి మొత్తం తిరిగి చెల్లించలేకపోయారనే సంకేతంగా పరిగణించే అవకాశం ఉంది.రుణం తీసుకునేటప్పుడు ఇబ్బందులు సెటిల్డ్ ఖాతా మీ క్రెడిట్ ప్రొఫైల్‌పై ప్రతికూల ప్రభావం చూపొచ్చు. భవిష్యత్తులో గృహ రుణం, వ్యక్తిగత రుణం లేదా కొత్త క్రెడిట్ కార్డు కోసం దరఖాస్తు చేసినప్పుడు రుణదాతలు ఈ వివరాలను పరిశీలించే అవకాశం ఉంది. గతంలో సెటిల్డ్ ఖాతా ఉండటాన్ని అధిక రుణ చెల్లింపు ప్రమాదానికి సంకేతంగా భావించవచ్చు. కొన్ని సందర్భాల్లో రుణ దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే అవకాశం కూడా ఉంటుంది.బిల్లు కట్టలేని పరిస్థితుల్లో అయితే బకాయిని అలా వదిలేయడం కంటే సెటిల్‌మెంట్ మెరుగైన మార్గంగా మారొచ్చు. చెల్లింపులు ఆగిపోతే వడ్డీ, ఆలస్య రుసుములు పెరుగుతూనే ఉంటాయి. పూర్తిగా చెల్లించే పరిస్థితి లేకపోతే రుణదాతతో చర్చించి సెటిల్ చేసుకోవడం తక్షణ ఆర్థిక ఒత్తిడిని తగ్గించవచ్చు. అయితే దీని ప్రభావం భవిష్యత్తులో క్రెడిట్ పొందడంపై ఉండొచ్చని గుర్తుంచుకోవాలి.తర్వాత 'క్లోజ్డ్'గా మార్చుకోవచ్చా కొన్ని సందర్భాల్లో మార్గం ఉంటుంది. మిగిలిన బకాయిని తర్వాత పూర్తిగా చెల్లించి, రుణదాత నుంచి 'నో ఆబ్జెక్షన్' సర్టిఫికెట్ తీసుకోవచ్చు. అనంతరం క్రెడిట్ బ్యూరోలో వివాదాన్ని నమోదు చేస్తే.. బ్యాంకు నిర్ధారణ తర్వాత ఖాతా స్థితిని 'సెటిల్డ్' నుంచి 'క్లోజ్డ్'గా మార్చే అవకాశం ఉంటుంది. ఇందుకోసం చెల్లింపు రసీదులు, సెటిల్‌మెంట్ లేఖ, ఎన్‌ఓసీ వంటి పత్రాలను భద్రంగా ఉంచుకోవాలి.సెటిల్‌మెంట్ చేసిన తర్వాత క్రెడిట్ రిపోర్టును కూడా తనిఖీ చేయాలి. ఖాతా స్థితి, బకాయి వివరాలు ఒప్పందానికి అనుగుణంగా ఉన్నాయో లేదో చూసుకోవాలి. ఏదైనా తప్పుగా నమోదైతే రుణదాతను, క్రెడిట్ బ్యూరోను సంప్రదించి సరిచేయించుకోవాలి.

# లోన్ వర్సెస్ సొంత నిధులు' కారు కొనడానికి ఏది మంచి ఆప్షన్

**కారు కొనడం మధ్యతరగతి ప్రజల కల బడ్జెట్ కు**

**అనుగుణంగా కారు కొనుగోలు కోసం ప్లానింగ్**

**అయితే ఏ పద్ధతిలో కొనాలో వివరిస్తున్న నిపుణులు**



సొంతంగా ఒక కారు కొనుక్కొని ఫ్యామిలీ, ఫ్రెండ్స్‌తో టూర్‌కు వెళ్లాలని ప్రతి ఒక్కరికీ ఉంటుంది. అందుకే చిన్నదో, పెద్దదో కారు కొనుక్కుంటుంటారు. ఇక పండగల సీజన్ వస్తుందంటే ఎక్కువ మంది కొత్త కారు కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తుంటారు. కారణం ఆఫర్లు, డిస్కౌంట్‌లు ఉండటంతో పాటు జీరో డౌన్ పేమెంట్, ఈఎంఐ ఆప్షన్ అంటూ రకరకాల ఆఫర్లు కంపెనీలు ప్రకటిస్తాయి. అయితే కారు కొనే విషయంలో అంటే, కొద్దిమంది లోన్ ద్వారా కారు కొంటే, మరికొద్దిమంది చేతిలో ఉన్న డబ్బు మొత్తం పెట్టి కొంటుంటారు. అసలు ఈ రెండింటిలో ఏది మంచిది అనే వివరాలు ఈ స్టోరీలో చూద్దాం.కారు కొనుగోలు కోసం బ్యాంకు రుణాన్ని తీసుకోవాలి అనే దానికి బలం చేకూర్చే అంశం.. చేతిలో ఉండే నగదు లభ్యతను కాపాడుకోవడం అంటున్నారు నిపుణులు. 2026 జులై నాటికి దేశంలో వార్షిక వినియోగదారుల ద్రవ్యోల్బణం 4.45 శాతంగా నమోదైందని, ఇలాంటి ఆర్థిక పరిస్థితుల్లో చేతిలో తగినంత అత్యవసర నిధి ఉండటం చాలా అవసరమంటున్నారు. కారు కొనుగోలు చేయడం కోసం పొదుపు మొత్తాన్ని పూర్తిగా ఖాళీ చేయడం ఎట్టి పరిస్థితుల్లోనూ మంచి నిర్ణయం కాబోదని, వైద్య అత్యవసర పరిస్థితులు, హఠాత్తుగా వచ్చే ఉద్యోగ మార్పులు, లేదా జీవితంలో ఎదురయ్యే ఊహించని ఇతర సవాళ్లకు ఉద్దేశించిన అత్యవసర నిధిని కారు డౌన్‌పేమెంట్‌కు లేదా పూర్తి నగదు చెల్లింపు కోసం వాడకూడదంటున్నారు. కారు కొనుగోలు చేసిన తర్వాత పొదుపు నిధులు క్షీణించిపోయే ప్రమాదం ఉంటే, తక్కువ వడ్డీతో లభించే రుణాన్ని ఎంచుకోవడమే శ్రేయస్కరం అంటున్నారు. దీనివల్ల భవిష్యత్తులో ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు, ఎక్కువ వడ్డీ రేటుతో బయట రుణాలు తీసుకోవాల్సిన అవసరం లేకుండా చేతిలో ఉన్న సొమ్ము రక్షణగా నిలుస్తుందని సూచిస్తున్నారు.అప్పు లేకుంటే చాలా: చాలామంది కారు కొనేందుకు చేతిలో తగినంత సొమ్ము ఉంటే, పూర్తిగా కారుకే ఖర్చు చేస్తుంటారు. కానీ, అప్పు లేకుండా ఉండటమే ఎల్లప్పుడూ సరైన మార్గం కాకపోవచ్చంటున్నారు. కారు కొనుగోలుకు అవసరమైన పూర్తి నగదు ఉంటే, ఆ నగదును కారుకు ఖర్చు చేయకుండా ఇతర సురక్షితమైన పెట్టుబడుల వైపు మళ్లించవచ్చంటున్నారు. బ్యాంకు మీ కారు రుణంపై వసూలు చేసే వడ్డీ రేటుకంటే, మీరు ఆ నగదును ఇతర తక్కువ నష్ట భయం గల పెట్టుబడి మార్గాల్లో లేదా సురక్షితమైన ఆస్తులలో పెట్టుబడిగా పెట్టి పొందే రాబడి ఎక్కువగా ఉంటే, అప్పుడు కొంత భాగాన్ని రుణంగా మార్చుకోవడం ఆర్థికంగా లాభదాయకం అవుతుందంటున్నారు. ఉదాహరణకు, కారు రుణాలపై తక్కువ వడ్డీ ఉండి, ఇతర సురక్షిత పెట్టుబడుల ద్వారా ఎక్కువ రాబడులు వచ్చే అవకాశం ఉన్నప్పుడు రుణం తీసుకోవడమే ఉత్తమం అని సూచిస్తున్నారు. దీనికి భిన్నంగా బ్యాంకు వడ్డీ రేట్లు చాలా అధికంగా ఉండి, అదనపు భారం పడే పరిస్థితి ఉంటే, చేతిలో ఉన్న నగదు ద్వారా చెల్లింపులు చేయడమే నికర విలువను కాపాడుకునేందుకు సరైన మార్గం అని సూచిస్తున్నారు.అదనపు ఖర్చులు చూసుకోవాలి: బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలు కారు రుణాలపై ప్రకటించే ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు కేవలం ఒక భాగం మాత్రమే అంటున్నారు నిపుణులు. రుణాన్ని తీసుకున్నప్పుడు మొత్తం వ్యయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని, ఈ మొత్తం వ్యయంలో వడ్డీతో పాటు ప్రాసెసింగ్ ఫీజులు, డాక్యుమెంటేషన్ ఛార్జీలు, బీమా నిబంధనలు, ముందస్తు చెల్లింపు జరిమానాలు వంటి ఎన్నో హిడెన్ ఖర్చులు ఉంటాయంటున్నారు. ప్రస్తుతం ఉన్న నియంత్రణ మార్గదర్శకాల ప్రకారం, ప్రతి రుణదాత రిటెయిల్ రుణాల కోసం తప్పనిసరిగా కీ ఫ్యాక్ట్స్ స్టేట్‌మెంట్ ను అందించాల్సి ఉంటుందని, ఈ పత్రం ద్వారా రుణగ్రహీతలు మొత్తం రుణంపై అయ్యే అసలు ఖర్చును స్పష్టంగా అర్థం చేసుకోవచ్చంటున్నారు. కేవలం నెలవారీ ఈఎంఐ మొత్తాన్ని మాత్రమే చూసి మోసపోకుండా, రుణ కాల పరిమితి ముగిసే సరికి, చేతి నుంచి మొత్తం ఎంత సొమ్ము వెళుతుంది అనేది కేఎఫ్ఎస్ సాయంతో లెక్కించడం మంచిదని వివరిస్తున్నారు.అంచనా వేసుకోండి: కారు కొనుగోలుకు సంబంధించి అందరి ఆర్థిక ప్రణాళికలు ఒకే విధంగా ఉండవని, వ్యక్తిగత ఆర్థిక పరిస్థితులు, పొదుపు సామర్థ్యంపై ఆధారపడి ఉంటుందని చెబుతున్నారు. కారు కొన్నాకా కుటుంబ అవసరాలు, ఇతర లక్ష్యాలకు సరిపడా అదనపు నిధులు ఉంటే.. అప్పుడు నగదు రూపంలో పూర్తిగా చెల్లించి, కారును సొంతం చేసుకోవడం మంచి మార్గం అంటున్నారు. ప్రస్తుత అనిశ్చితి మార్కెట్‌లో కేవలం వడ్డీని తప్పించుకోవడమే లక్ష్యం కాకూడదని, మొత్తం ఆర్థిక సౌలభ్యాన్ని కాపాడుకోవడమే ప్రధాన ధ్యేయం కావాలని గుర్తుంచుకోమంటున్నారు. ఆర్థిక స్థితిగతులను బేరీజు వేసుకొని, ఈ రెండింటిలో సరైన మార్గాన్ని ఎంచుకోవడం ద్వారా ప్రశాంతమైన ప్రయాణాన్ని ఆస్వాదించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# స్మార్ట్‌ఫోన్ తయారీలో దూసుకెళుతోన్న భారత్ రెండేళ్లలో ప్రపంచంలో 20 శాతం వాటా

**ప్రపంచ స్మార్ట్‌ఫోన్ తయారీలో భారత్ వాటా 18 శాతం**

**మరో రెండేళ్లలో ఈ వాటా 20 శాతానికి చేరొచ్చని అంచనా**

**చైనా ప్రస్తుతం 63 శాతం వాటాతో అగ్రస్థానం**

**భారత్, చైనా, వియత్నాం కలిసి 90 శాతానికి పైగా ఉత్పత్తి**

**చైనాపై ఆధారపడటాన్ని తగ్గిస్తున్న కంపెనీలు**



ప్రపంచ స్మార్ట్‌ఫోన్ తయారీలో భారత్ వాటా మరింత పెరగనుంది. మరో ఏడాది లేదా రెండేళ్లలో ప్రపంచ స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తిలో భారత్ వాటా 20 శాతానికి చేరే అవకాశం ఉందని 'వన్ వరల్డ్ ఔట్‌లుక్' నివేదిక తెలిపింది.ప్రపంచ ఎలక్ట్రానిక్స్ సరఫరా వ్యవస్థలో చైనాకు ప్రత్యామ్నాయ తయారీ కేంద్రంగా భారత్ వేగంగా ఎదుగుతున్నట్లు నివేదిక పేర్కొంది. చైనాపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు కంపెనీలు ఇతర దేశాల్లో తయారీని విస్తరిస్తున్నాయి. ఈ వ్యూహాన్ని 'చైనా ప్లస్ వన్'గా వ్యవహరిస్తున్నారు.కొవిడ్ సమయంలో సరఫరా వ్యవస్థల్లో తలెత్తిన అంతరాయాలు ఈ మార్పునకు ప్రధాన కారణంగా నిలిచాయి. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, సుంకాలు, కీలక సాంకేతికతలపై ఆంక్షలు కూడా కంపెనీలను తయారీ కేంద్రాలను విస్తరించేలా చేశాయి.2025 నాటికి చైనా, భారత్, వియత్నాం కలిసి ప్రపంచ స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తిలో 90 శాతానికి పైగా వాటా కలిగి ఉన్నాయని నివేదిక తెలిపింది. ఇందులో చైనా 63 శాతం వాటాతో అగ్రస్థానంలో ఉంది. భారత్ వాటా 18 శాతానికి చేరింది.భారత్ వాటా వచ్చే ఒకటి, రెండేళ్లలో 20 శాతానికి పెరగొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నట్లు నివేదిక పేర్కొంది. దీంతో ప్రపంచ స్మార్ట్‌ఫోన్ తయారీలో ప్రతి ఐదు ఫోన్లలో ఒకటి భారత్‌లో తయారయ్యే అవకాశం ఉంది.

# స్మార్ట్‌ఫోన్ల ధరల బాదుడు.. భారీగా పెంచిన ప్రముఖ కంపెనీలు

**చిప్‌సెట్లు, మెమరీ ధరల పెరుగుదలతో వినియోగదారులపై భారం**

**శాంసంగ్ గెలాక్సీ మోడల్‌పై ఏకంగా రూ.12,000 పెంపు**

**రానున్న రోజుల్లో మరో 7-10 శాతం పెరిగే అవకాశం**

**అమ్మకాలు మందగించినా.. పండగ సీజన్ ఆఫర్లపైనే ఆశలు**



కొత్త స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేయాలనుకుంటున్న వారికి ఇది కాస్త చేదువార్తే. ప్రముఖ మొబైల్ కంపెనీలు తమ ఫోన్ల ధరలను భారీగా పెంచేశాయి. రియల్‌మీ, ఒప్పో, వివో, శాంసంగ్, వన్‌ప్లస్ వంటి అగ్రశ్రేణి బ్రాండ్లు ఎంపిక చేసిన మోడళ్లపై ఈ పెంపును ప్రకటించాయి. ఫోన్ల తయారీలో కీలకమైన మెమరీ, చిప్‌సెట్ల ధరలు అంతర్జాతీయంగా పెరగడమే ఇందుకు ప్రధాన కారణమని కంపెనీలు స్పష్టం చేస్తున్నాయి. ఇప్పటికే పశ్చిమాసియా సంక్షోభం వంటి కారణాలతో వినియోగదారులు ఆచితూచి ఖర్చు చేస్తున్న తరుణంలో ఈ ధరల పెంపు మరింత భారం కానుంది.ఏ కంపెనీ ఎంత పెంచిందంటే రియల్‌మీ: ఈ నెల 18 నుంచి పలు మోడళ్లపై రూ.1,000 నుంచి రూ.4,000 వరకు ధరలను పెంచింది. ఒప్పో రెనో, ఏ సిరీస్‌లోని కొన్ని మోడళ్ల ధరలు రూ.5,000 వరకు పెరిగాయి. వివో కొన్ని ప్రాంతాల్లో ఎంపిక చేసిన మోడళ్ల ధరలను రూ.500 నుంచి రూ.4,000 వరకు పెంచింది. శాంసంగ్ ఎస్, ఎం, ఎఫ్ సిరీస్‌లోని కొన్ని ఫోన్ల ధరలను సవరించింది. ముఖ్యంగా గెలాక్సీ ఎస్25 సిరీస్‌లోని ఒక వేరియంట్‌పై ఏకంగా రూ.12,000 పెంచడం గమనార్హం. వన్‌ప్లస్: తమ ఫోన్ల ధరలను రూ.2,000 నుంచి రూ.4,000 శ్రేణిలో పెంచింది.మొబైల్ విడిభాగాల ధరలు పెరుగుతున్న కారణంగా ఈ ఏడాది జూన్ నాటికే భారత్‌లో స్మార్ట్‌ఫోన్ల సగటు ధరలు దాదాపు 15 శాతం పెరిగాయని ఐడీసీ ఏషియా పసిఫిక్ సీనియర్ రీసెర్చ్ మేనేజర్ ఉపాసన జోషి తెలిపారు. ఇదే ధోరణి కొనసాగితే రానున్న నెలల్లో మరో 7-10 శాతం వరకు ధరలు పెరగవచ్చని ఆమె అంచనా వేశారు. ఉత్పత్తి వ్యయం పెరగడంతో ఆ భారాన్ని కొంత మేర వినియోగదారులపైకి బదిలీ చేయక తప్పడం లేదని కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ అనలిస్ట్ శభమ్ సింగ్ పేర్కొన్నారు. కంపెనీలు కొత్త మోడళ్లను కూడా అధిక ధరలతోనే విడుదల చేస్తున్నాయని ఆయన వివరించారు.దేశంలో స్మార్ట్‌ఫోన్ల విక్రయాలు ఇప్పటికే మందగించాయని కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ తన నివేదికలో వెల్లడించింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో అమ్మకాలు గతేడాదితో పోలిస్తే గణనీయంగా తగ్గాయి. ఇటీవల అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ సేల్స్‌లో డిస్కౌంట్ల కారణంగా అమ్మకాలు కాస్త పుంజుకున్నా, ఆ తర్వాత మళ్లీ పడిపోయాయి. అయితే, రాబోయే పండగ సీజన్‌లో కంపెనీలు డిస్కౌంట్లు, ఫైనాన్సింగ్ స్కీమ్‌లు, కొత్త ఆఫర్లతో ముందుకొస్తే అమ్మకాలు మళ్లీ పుంజుకునే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ ఏడాది ప్రథమార్థంలో అమ్మకాలు 13 శాతం తగ్గినా, ద్వితీయార్థంలో పండగ సీజన్ అమ్మకాలతో మార్కెట్ మెరుగుపడొచ్చని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు 24,252 వద్ద స్థిరపడ్డ నిఫ్టీ

**3.11 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్, 20.15 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ**

**ట్రెంట్, మారుతీ సుజుకీ ఇండియా, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ షేర్లకు నష్టాలు**



దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం దాదాపు ఫ్లాట్‌గా ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల పరిస్థితులు, బాండ్ ఈల్డ్స్ పెరగడం, ముడిచమురు ధరల్లో పెరుగుదల ఇన్వెస్టర్లను అప్రమత్తం చేశాయి. అమెరికా-ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలు కూడా మార్కెట్ సెంటిమెంట్‌పై ప్రభావం చూపాయి. సెన్సెక్స్ 3.11 పాయింట్లు పెరిగి 77,540.83 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 20.15 పాయింట్లు లాభపడి 24,252.00 వద్ద ముగిసింది. నిఫ్టీ 0.08 శాతం పెరిగింది.నిఫ్టీకి 24,000-24,200 స్థాయి కీలక మద్దతుగా ఉంటుందని మార్కెట్ నిపుణులు తెలిపారు. పైస్థాయిలో 24,300-24,400 మధ్య నిరోధం ఉందని చెప్పారు. ఈ స్థాయిని దాటితే నిఫ్టీ 24,500-24,600 వరకు పుంజుకునే అవకాశం ఉందని అంచనా వేశారు.ప్రధానంగా నష్టపోయిన షేర్లలో ట్రెంట్, మారుతీ సుజుకీ ఇండియా, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ ఉన్నాయి. మరోవైపు విస్తృత మార్కెట్‌లో కొంత ఉత్సాహం కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 0.1 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 0.69 శాతం లాభపడ్డాయి.రంగాల వారీగా చూస్తే ఎఫ్ఎంసీజీ, ఆటో, ఐటీ సూచీలు వెనుకబడ్డాయి. మెటల్, ప్రైవేట్ బ్యాంక్ సూచీలు మెరుగ్గా రాణించాయి.

# భారత్‌లో తయారైన బీఎండబ్ల్యూ 'ఐ5' ఒక్క ఛార్జ్‌తో 669 కి.మీ ప్రయాణం

**బీఎండబ్ల్యూ నుంచి తొలి మేడ్-ఇన్-ఇండియా ఎలక్ట్రిక్ సెడాన్ ఐ5 ఆవిష్కరణ**

**చెన్నైలోని ప్లాంట్‌లో ఈ ఎలక్ట్రిక్ కారును ఉత్పత్తి చేయనున్నట్లు ప్రకటన**

ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ సంస్థ బీఎండబ్ల్యూ ఇండియా, భారత మార్కెట్లో తన దూకుడును కొనసాగిస్తోంది. దేశంలోనే తొలిసారిగా స్థానికంగా తయారు చేసిన ఎలక్ట్రిక్ సెడాన్ 'బీఎండబ్ల్యూ ఐ5 లాంగ్ వీల్‌బేస్'ను శుక్రవారం ఆవిష్కరించింది. ఈ కొత్త లగ్జరీ ఎలక్ట్రిక్ వాహనాన్ని పరిచయం చేయడంతో పాటు, దేశవ్యాప్తంగా ఉన్న తమ డీలర్ నెట్‌వర్క్‌లో బుకింగ్స్‌ను కూడా ప్రారంభించినట్లు ప్రకటించింది. భారత్‌లో ప్రీమియం ఎలక్ట్రిక్ వాహనాలకు పెరుగుతున్న డిమాండ్‌ను అందిపుచ్చుకునే లక్ష్యంతో బీఎండబ్ల్యూ ఈ కొత్త మోడల్‌ను తీసుకొచ్చింది. చెన్నైలోని బీఎండబ్ల్యూ గ్రూప్ ప్లాంట్‌లో ఈ కారును ఉత్పత్తి చేయనున్నారు. భారత్‌లో తయారవుతున్న రెండో ఎలక్ట్రిక్ బీఎండబ్ల్యూ మోడల్ ఇది కావడం గమనార్హం. బీఎండబ్ల్యూ ఐ5 లాంగ్ వీల్‌బేస్, తన సెగ్మెంట్‌లో అత్యంత పెద్ద, పొడవైన సెడాన్‌గా నిలుస్తుంది. దీని పొడవు 5,175 మి.మీ కాగా, 3,105 మి.మీ వీల్‌బేస్‌ను కలిగి ఉంది. ఈ విశాలమైన నిర్మాణం వల్ల వెనుక సీటు ప్రయాణికులకు అత్యంత విలాసవంతమైన, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతి లభిస్తుందని సంస్థ పేర్కొంది. ఈ ఎలక్ట్రిక్ సెడాన్‌లో శక్తివంతమైన ఎలక్ట్రిక్ మోటార్‌ను అమర్చారు. ఇది 268 హార్స్‌పవర్ శక్తిని అందిస్తూ కేవలం 6.7 సెకన్లలోనే 0 నుంచి 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఇందులో 81.6 కెవాట్ల అధునాతన హై-వోల్టేజ్ బ్యాటరీ ప్యాక్ ఉంది. ఒక్కసారి పూర్తి ఛార్జ్ చేస్తే ఎలాంటి ఆందోళన లేకుండా గరిష్ఠంగా 669 కిలోమీటర్ల  వరకు ప్రయాణించవచ్చని కంపెనీ వివరించింది. ఈ కారుపై రెండేళ్ల అపరిమిత కిలోమీటర్ల వారంటీ, రెండేళ్ల రోడ్‌సైడ్ అసిస్టెన్స్ అందిస్తున్నారు. కస్టమర్ల సౌలభ్యం కోసం బీఎండబ్ల్యూ ఫైనాన్షియల్ సర్వీసెస్ ద్వారా సులభమైన ఈఎంఐలు, బై-బ్యాక్ ఆప్షన్‌లతో కూడిన ప్రత్యేక ఫైనాన్సింగ్ సదుపాయాలు కూడా అందుబాటులో ఉన్నాయి.

తొలివార్త
ఆదివారం 23 - 08 - 2026


# చిత్ర పరిశ్రమలో విషాదం..
# దిగ్గజ నటి 'షావుకారు జానకి' కన్నుమూత!



భారతీయ చలనచిత్ర పరిశ్రమ మరో గొప్ప దిగ్గజాన్ని కోల్పోయింది. నాలుగు తరాల ప్రేక్షకులను తన అద్భుతమైన అభినయంతో మంత్రముగ్ధులను చేసిన అలనాటి ప్రముఖ సీనియర్ నటి 'షావుకారు' జానకి (94) తుదిశ్వాస విడిచారు. వయోభారంతో పాటు శ్వాసకోశ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు కొద్ది రోజుల క్రితం చెన్నైలోని కావేరి ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఆమె పరిస్థితి విషమించడంతో శుక్రవారం మధ్యాహ్నం 1:59 గంటలకు కన్నుమూసినట్లు వైద్యులు వెల్లడించారు. ఆమె మరణవార్తతో తెలుగు, తమిళ, కన్నడ సినీ పరిశ్రమల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆంధ్రప్రదేశ్ లోని రాజమండ్రిలో డిసెంబర్ 12, 1931న జన్మించిన శంకరమంచి జానకి (అసలు పేరు) రంగస్థల నటిగా తన కళా జీవితాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత రేడియో నాటికల ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆమె, 1950లో ఎన్టీఆర్ సరసన విడుదలైన సరికొత్త సంచలన చిత్రం 'షావుకారు' ద్వారా వెండితెరకు పరిచయమయ్యారు. ఆ మొదటి చిత్రంతోనే ఆమె నటనకు ప్రేక్షకులు ఫిదా కావడంతో, ఆ సినిమా పేరే ఆమె ఇంటి పేరుగా మారిపోయింది. దాదాపు ఏడు దశాబ్దాలకు పైగా సాగిన ఆమె అసాధారణ సినీ ప్రయాణంలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో సుమారు 400లకు పైగా చిత్రాల్లో నటించి రికార్డు సృష్టించారు. కేవలం నాయికగానే కాకుండా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, ప్రతినాయక ఛాయలున్న పాత్రల్లోనూ వైవిధ్యం చాటుకుని తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. కళారంగానికి ఆమె అందించిన అమూల్యమైన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2022 సంవత్సరంలో దేశ అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన ప్రతిష్ఠాత్మక 'పద్మశ్రీ' అవార్డుతో ఆమెను ఘనంగా సత్కరించింది. ఆమె మృతి పట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ సోషల్ మీడియా వేదికగా నివాళులు అర్పిస్తున్నారు.

# మగబిడ్డ పుట్టాడు..
# 'కేరింత' హీరోయిన్ పోస్ట్ వైరల్

తెలుగులో 'కేరింత' అనే సినిమాలో హీరోయిన్‌గా చేసిన సుకృతి తల్లయింది. మగబిడ్డకు జన్మనిచ్చిన విషయాన్ని సోషల్ మీడియాలో పంచుకుంది. ఈ మేరకు ఓ ఫొటోని కూడా పోస్ట్ చేసింది. ఈ క్రమంలోనే పలువురు నెటిజన్లు ఈమెకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఢిల్లీకి చెందిన సుకృతి అంబటి.. చదువుకుంటున్న టైంలో డ్యాన్స్, యాక్టింగ్‌లోనూ ఆసక్తి చూపించేది. అలా దిల్ రాజు నిర్మించిన 'కేరింత'లో భావన పాత్ర కోసం ఎంపికైంది. ఈ మూవీ హిట్ అయినా సరే అవకాశాలు రాలేదో ఆసక్తి లేదో తెలియదు గానీ మరో మూవీ చేయలేదు. యాక్టింగ్ కెరీర్ పక్కనబెట్టేసింది. ఇక నాలుగేళ్ల క్రితం అక్షయ్ సింగ్ అనే వ్యక్తిని పెళ్లి చేసుకుంది. గత కొన్నాళ్లుగా ఫ్యామిలీ లైఫ్ ఎంజాయ్ చేస్తూ వచ్చిన సుకృతి.. ఈ ఏడాది ఏప్రిల్‌లో తను ప్రెగ్నెన్సీతో ఉన్న సంగతి బయటపెట్టింది. ఇప్పుడు తనకు మగబిడ్డ పుట్టాడని చెప్పుకొచ్చింది.



## బాలీవుడ్ ఎంట్రీపై భాగ్యశ్రీ బోర్సేకు షాక్..
## ఆ వార్తల్లో నిజం లేదంటూ క్లారిటీ!

టాలీవుడ్‌లో తన అందం, నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేకు సంబంధించిన ఓ బాలీవుడ్ వార్త తాజాగా ఆసక్తికరంగా మారింది. బాలీవుడ్ స్టార్ హీరో ఆదిత్య రాయ్ కపూర్, దర్శకుడు మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ యాక్షన్ లవ్‌స్టోరీలో భాగ్యశ్రీ హీరోయిన్‌గా ఎంపికైందంటూ గత కొద్దిరోజులుగా జోరుగా ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తలపై తాజాగా బాలీవుడ్ నిర్మాణ సంస్థ టీ-సిరీస్ స్పందించింది. ఈ ప్రచారాన్ని టీ-సిరీస్ ప్రతినిధులు అధికారికంగా ఖండించారు. ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోందన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. సినిమాలో హీరోయిన్‌గా ఎవరు నటించబోతున్నారనే విషయాన్ని త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తామని తెలిపారు. ఆదిత్య రాయ్ కపూర్, మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్‌పై ప్రస్తుతం భారీ అంచనాలు ఉన్నాయి. ప్రేమ, యాక్షన్, ఎమోషన్స్ మేళవింపుతో ఈ చిత్రాన్ని రూపొందించనున్నట్లు దర్శకుడు మిలాప్ జవేరీ గతంలో వెల్లడించారు. ప్రేమకథలను తెరకెక్కించడంలో తనదైన శైలిని చూపించిన మిలాప్ జవేరీ.. 'మర్జావాన్', 'ఏక్ దివానే కీ దివానియత్' వంటి సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. ఈసారి ఆదిత్య రాయ్ కపూర్‌తో మరింత ఇంటెన్స్ లవ్‌స్టోరీని తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. భాగ్యశ్రీ బోర్సేకు బాలీవుడ్ కొత్తేమీ కాదు. 'యారియాన్ 2', 'చందు ఛాంపియన్' వంటి చిత్రాల్లో చిన్న పాత్రల్లో కనిపించిన ఆమె.. హీరోయిన్‌గా మాత్రం ఇప్పటివరకు పెద్ద ప్రాజెక్ట్‌లో అవకాశం దక్కించుకోలేదు. ఆదిత్య రాయ్ కపూర్ సినిమా ద్వారా బాలీవుడ్‌లో హీరోయిన్‌గా గ్రాండ్ ఎంట్రీ ఇస్తుందంటూ వచ్చిన వార్తలు కూడా ఇప్పుడు అవాస్తవంగా తేలాయి. భాగ్యశ్రీ బోర్సే రవితేజ నటించిన 'మిస్టర్ బచ్చన్' సినిమాతో టాలీవుడ్‌లోకి హీరోయిన్‌గా అడుగుపెట్టింది.






# బాక్సాఫీస్ వద్ద 'డీసీ' జోరు..
# రూ.100 కోట్ల క్లబ్‌లోకి
# లోకేష్ కనగరాజ్ సినిమా!

టాలెంటెడ్ డైరెక్టర్ అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో, ప్రముఖ దర్శకుడు లోకేష్ కనగరాజ్ ప్రధాన పాత్రలో నటించిన 'డీసీ' (ఐజ) సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మించిన ఈ రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం, విడుదలైన మొదటి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను సొంతం చేసుకుంటూ దూసుకెళ్తోంది. విడుదలైన కొద్ది రోజుల్లోనే భారీ వసూళ్లతో ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న ఈ చిత్రం తాజాగా రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరింది. దీంతో దర్శకుడిగా సత్తచాటిన లోకీ నటుడిగా కూడా తన సత్తా ఏంటో నిరూపించుకున్నాడు. శరత్ చంద్ర చటోపాధ్యాయ క్లాసిక్ నవల 'దేవదాస్' స్ఫూర్తితో, అరుణ్ మాథేశ్వరన్ తనదైన మాస్ అండ్ రా యాక్షన్ శైలిలో తెరకెక్కించిన ఈ చిత్రం టాలీవుడ్ మరియు కోలీవుడ్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో దేవదాస్ పాత్రలో లోకేష్ కనగరాజ్ తన తొలి నటనతోనే విమర్శకుల ప్రశంసలు అందుకోగా, చంద్ర పాత్రలో వామికా గబ్బి మరియు మరో ప్రధాన పాత్రలో సంజనా కృష్ణమూర్తి నటన సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ అందించిన ఉత్కంఠభరితమైన నేపథ్య సంగీతం, ముకేష్ జి సినిమాటోగ్రఫీ, ప్రసన్న జి.కె ఎడిటింగ్ ఈ సినిమా స్థాయిని విపరీతంగా పెంచేశాయి.

PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THIRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040